సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 25 జూలై 2024 పేజీలు 11

## తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా

# కేంద్ర బడ్జెట్

## ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్




కొంపల్లి మేజర్ న్యూస్ : కేంద్రంలోని ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ఒక రూపాయి కూడా కేటాయించకపోవడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా ఉందని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో భాగంగా రెండవ రోజు నిర్వహించిన సమావేశంలో కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ చేపట్టిన తీర్మాన చర్చపై ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద సహచర ఎమ్మెల్యేలతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను వంచించి 8, 8 ఎంపీల చొప్పున జాతీయ పార్టీలకు ఉన్నా 8 పైసలు కూడా తీసుకురాలేదన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ పైన కక్షపూరితంగా మిగతా 2లో

## గతుకులమయంగా

# జియాగూడ రోడ్

- పట్టించుకోని స్థానిక ప్రజా ప్రతినిధులు-సంబంధిత అధికారులు
- నరకాన్ని చవిచూపిస్తున్న జియాగూడ ప్రధాన రోడ్డు దుస్థితి
- బోనాల పండుగ సమీపిస్తున్న నేటికి గతుకులమయంగా మారిన ప్రధాన రోడ్డు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః అది పురానాపూల్ చౌరస్తానుంచి జియాగూడ ప్రధాన రోడ్డు 2జె బస్టాప్‌వరకు ప్రధాన రహదారి రోడ్డు అక్షరాల గతుకులమయం రోడ్డుకు కేరాఫ్‌గా నిలిచింది. ఈరోడ్డుగుండా ప్రయాణం నిత్యం వాహనాదారులకు నరకప్రాయంగా మారింది. ఇటీవల ఈ ప్రధాన రోడ్డులో జలమండలి అధికారులు సివరేజీ పైప్‌లైన్ నిర్మాణం చేపట్టి,తవ్విన రోడ్డును తాత్కలికంగా మట్టితో పూడ్చివేసి,చేతులుదులుపుకున్నారు. ఏమాత్రం చిన్నపాటి వర్షం కురిస్తేచాలు, ఈ తవ్విన రోడ్డు మార్గం అంతా చిత్తడి నేలగా దర్శమిస్తుంది. ప్రధానంగా పురానాపూల్ చౌరస్తానుంచి జియాగూడ మిగతా 2లో

# ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వీడాలి
- అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- ప్రజా సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా ముందుకు ఎమ్మెల్యే గాంధీ
- సమస్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి (పార్ట్), వివేకానంద నగర్ డివిజన్ , ఆల్విన్ కాలనీ డివిజన్ , హైదర్ నగర్ డివిజన్ల పరిధిలో పలు సమస్యలు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై డీసీ కృష్ణయ్య, డీసీ మోహన్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం, జలమండలి, టౌన్ ప్లానింగ్ , స్ట్రీట్ లైట్స్, శానిటేషన్ అన్ని విభాగాల అధికారులతో ఎమ్మెల్యే శ్రీ ఆరెకపూడి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ జిహెచ్ఎంసి అన్ని విభాగాల అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని, ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండలని, ప్రజా సమస్యల పై అధికారులు నిర్లక్ష్యం విడా లని అన్నారు. అదేవిధంగా మీ దృష్టికి ప్రజల నుండి వచ్చిన ప్రజా సమస్యల పై స్పందించే అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. మిగతా 2లో

సూర్య

గురువారం
25 జూలై 2024

# ప్రజా సమస్యలను పక్కనపెట్టి ముడుపులకు ప్రాధాన్యత ఇస్తున్న అధికారులు

## కాంగ్రెస్ నేత జిమ్మీ దేవేందర్



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపల్ అధికారులు ప్రజా సమస్యలను పక్కనపెట్టి ముడుపులు ఇచ్చిన వారికి ప్రాధాన్యతను ఇస్తున్నారని దూలపల్లి సహకార బ్యాంకు డైరెక్టర్, కాంగ్రెస్ నేత జిమ్మీ దేవేందర్ ఆరోపించారు. 200 మందితో నడిచే హాస్టల్ కు మాత్రం రాత్రికి రాత్రి 30 మీటర్ల రోడ్డును తవ్వి డ్రైనేజీని ప్రధాన లైనుకు కలపడంపై జెమినీ దేవేందర్ సదర్ పైప్ లైన్ వద్ద బుధవారం కూర్చుని నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంపల్లి మున్సిపల్ సెంట్రల్ పార్క్ లో స్థానికంగా ఎన్నో సంవత్సరాల నుండి డ్రైనేజీ సమస్యను ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీ మార్గాన్ని ప్రధాన డ్రైనేజీ పైప్ లైన్ లోకి కలపాలని కాలనీవాసులు మొరపెట్టుకున్న అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. సెంట్రల్ పార్క్ లో కొన్ని వందల కుటుంబాలను నివసిస్తున్నాయని మా సమస్యను పరిష్కరించండి బాబు అని సంవత్సరాల తరబడి మొరపెట్టుకున్న స్పందించని అధికారులు, అక్రమ మార్గంలో ఏర్పాటు చేసిన హాస్టల్ మాత్రం రాత్రికి రాత్రికే ప్రధాన డ్రైనేజీ మార్గానికి లైను ఇవ్వడం వెనక ఎన్ని లక్షలు చేతులు మారాయని విమర్శించారు. ఈ విషయమై కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ను నోరు మెదపడం లేదని మండిపడ్డరు. అధికారులు కేవలం డబ్బు ఉన్న వారికే పని చేస్తు కమర్షియల్ గా మారిపోయారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. అక్రమ మార్గంలో డ్రైనేజీ ప్రధాన పైప్లైన్ కు కనెక్షన్ ఇచ్చిన అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల అందోలన చేపడతామని హెచ్చరించారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా కేంద్ర బడ్జెట్

**మొదటి పేజి తరువాయి :**వ్యవహరిస్తూ, విభజన హామీలను విస్మరిస్తూ తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. అయినా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ మార్గదర్శకత్వంలో గత పది ఏళ్ల కాలంలో సొంత వనరులను పెంచుకుంటూ దేశ తలసరి ఆదాయాన్ని మించిన అభివృాఎద్ధితో రాష్ట్రాన్ని ఎంతో అభివృాఎద్ధి చేశామని తెలిపారు. దేశంలోని జనాభాలో 2.5శాతం జనాభాతో రెట్టింపు జిడిపితో పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని ఎంతో అభివృాఎద్ధి చేశామని, దీంతో దేశంలోనే అతి వేగంగా అభివృాఎద్ధి చెందే రాష్ట్రాలలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఇంతలా అభివృాఎద్ధి చెందుతున్న రాష్ట్రానికి అభివృాఎద్ధిలో మరింత ఊతమిచ్చేది పోయి తెలంగాణలో బిఆర్ఎస్ లేకుండా, కెసిఆర్ లేకుండా చేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం నిధులు కేటాయించకపోవడం దారుణమని అన్నారు. విభజన చట్టంలో ఇరు రాష్ట్రాల ప్రయోజనాల కోసం పనిచేయాల్సిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడారే తప్పా తెలంగాణ గురించి ఏరోజు మాట్లాడలేదన్నారు. ఆర్టికల్ 3 ప్రకారం చిన్న రాష్ట్రాలతోనే అభివృాఎద్ధి సాధ్యం అనే ధోరణితో కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్ల కాలంలో కెసిఆర్ మార్గదర్శకత్వంలో ఎంతో అభివృాఎద్ధి చేశామని తెలిపారు. ఇంత జరుగుతున్నా సీఎం రేవంత్ రెడ్డి స్పీకర్ అనుమతితో కేంద్ర బడ్జెట్ పై తీర్మానం చేస్తామంటూ కొత్త నాటకానికి తెర లేపారని, కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం బడ్జెట్ కేటాయించలేదని చెబుతూనే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు, రైతు రుణ మాఫీ చేస్తామంటూ చెప్పి కేంద్రంపై నెపం మోపి పథకాలను ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా పలువురు మంత్రులు జూలై 15న కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసినవుడే తెలంగాణకు ఎటువంటి ఐఐటీ ఇవ్వలేమని చెబితే నాడు చలించని సీఎం రేవంత్ రెడ్డి నిన్న బడ్జెట్ పై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

బిజెపితో లోపాయ కారి ఒప్పందం చేసుకొని కుమ్మక్కు రాజకీయాలతో తన కేసుల నుండి బయట పడేందుకు, కుర్చీని కాపాడుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్రలు పన్నుతున్నారని, దీనిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణకు ఇంత అన్యాయం జరుగుతున్నా కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ నోరు ఎందుకు మెదపరని.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు ప్రశ్నించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని తెలంగాణ ప్రజలు సహించరని, తెలంగాణకు అన్యాయం జరిగితే బిఆర్ఎస్ పార్టీ ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

# ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**మొదటి పేజి తరువాయి :**

అదేవిధంగా జిహెచ్ఎంసి అధికారులు అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో పనిచేస్తూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రజావసరాల దృష్ట్యా కాలనీలలో నెలకొన్న రోడ్డు సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా పరిగణలోకి తీసుకోని త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. పనులలో వేగం పెంచాలని అలసత్వం ప్రదర్శించకూడదని, పెండింగ్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా ఉండలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండలని, మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని అన్నారు. అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేసారు. ప్రజలకు కనీస అవసరాలైన పారిశుధ్యం విధి దీపాల నిర్వహణ లో భాగంగా క్షేత్ర స్థాయిలో అసంపూర్తిగా పనిచేస్తున్నారు అని , ప్రజలకు ప్రజా సమస్యలు పరిష్కరించకుండా, ఇబ్బంది కలిగించే విషయంలో ఉపేక్షించే ప్రసక్తే లేదు అని అధికారులకు తెలియచేసినారు. ప్రజల నుండి ఫిర్యాదులు వచ్చిన వెనువెంటనే స్పందించి పరిష్కరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా వీధి దీపాల నిర్వహణ లో భాగంగా కాలనీ లలో లోపాలను ముందుగానే ప్రజలు మన దృష్టికి తీసుకురాకముందే క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ సమస్యను కనిపెట్టి ముందే పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీ అధికారులకు తెలియచేశారు. కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల ను త్వరితగతిన వేయాలని అధికారులకు తెలియచేశారు. ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండి,క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పని చేయాలని సూచించారు. అన్ని కాలనీలను సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని, కాలనీ లలో చేపడుతున్న పనులలో వేగం పెంచాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎస్ఈ చిన్నారెడ్డి, ఈ ఈ గోవర్ధన్ , డిఈ లు రమేష్, బాలకృష్ణ, ఏఈలు రాజీవ్, శివప్రకాశ్, శ్రావణి, ఆశా జలమండలి డీజీఎం నాగప్రియ, మేనేజర్లు ప్రశాంతి, ప్రియాంక, ఝాన్సీ ,టౌన్ ప్లానింగ్ ఏసిపి రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్లు మహాదేవ్, రవీందర్, సూర్యం శానిటేషన్ సూపర్ వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్ఆర్పి లు సత్యనారాయణ , వినయ్ కాంత్ రెడ్డి, నాగేశ్వర్ నాయక్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వపు పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిక

## మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఆధ్వర్యంలో జి.లక్ష్మణ్‌గౌడ్ కాంగ్రెస్‌లో చేరిక





బోరబండ, మేజర్న్యూస్ : ప్రజా ప్రభుత్వపు పథకాలకు ఆకర్షితులై, రేవంతన్న పాలన ప్రజా సంక్షేమం కొరకు ఉందని, బోరబండ కాంగ్రెస్ కార్పొరేటర్ మరియు నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు, శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతులమీదుగా బోరబండకు చెందిన సీనియర్ టిఆర్ఎస్ పార్టీ బోరబండ మాజీ కార్పొరేటర్ వనజ గౌడ్ భర్త మరియు బోరబండ గౌడ సంఘం అధ్యక్షులు జినుకుంట్ల లక్ష్మణ్ గౌడ్, బోరబండ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వినాయక నగర్ ప్రెసిడెంట్ ఆనంద్ కుమార్, రాజ్ నగర్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్, బోరబండ పోచమ్మ టెంపుల్ అధ్యక్షులు రవీందర్, టిఆర్ఎస్వి యూత్ సీనియర్ నాయకుడు కిరణ్ గౌడ్, వినాయక రావు నగర్ సీనియర్ నాయకులు పి ఆనంద్ కుమార్ మరియు బోరబండ డివిజన్ చెందిన సీనియర్ టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# గతుకులమయంగా జియాగూడ రోడ్

**మొదటి పేజి తరువాయి :**కమేళావరకు, పురానాపూల్ బైపాస్ రోడ్డునుంచి కేసరి హనుమాన్ పటేల్ హోటల్ చౌరస్తావరకు సుమారు 10వరకు వైన్ షాపులు, బార్ షాపులు కొనసాగుతున్నాయి. ఈ దుకాణాలు నిత్యం ఉదయంనుంచి రాత్రివరకు రద్దీగా కనబడుతుంటాయి. అసలే తాగిన మైకం....దీనికతోడు గతుకుల రోడ్డుగుండా మద్యం సేవించిన మద్యం ప్రియులు ఏమాత్రం కాస్త నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసినట్లయితే, ఒక్కసారిగా రోడ్డుమీద పడి గాయాలపాలుకావడం ఖాయం. అంతేగాక, ఈ రోడ్డు మార్గంగుండా గర్భిణీలు ఆటోల్లో,ద్విచక్రవాహనాల్లో ప్రయాణించడంలో ఎంతో ఇబ్బందులకు గురిఅవుతున్నారు. గతంలో నిత్యం ఈ రోడ్డుమీద ప్రయాణించే 2జె ,86,1జె ఆర్టీసి బస్సులు గతుకుల రోడ్డు కారణంగా వాటి జాడకూడ కానరాకపోవడంతో, ఈ రోడ్డుగుండా రాకపోకలు కొనసాగించేవారు ఆటోలను ఆశ్రయించే దుస్థితి నెలకుంది. జియాగూడకు రాష్ట్రంలోనే ఎంతో పేరు ఉంది. ఏందుకంటారా.... జియాగూడ ప్రాంతాలు సాక్షాత్తూ మినీ ఇండియాను తలపిస్తోంది. ఏందుకంటారా.... ఇక్కడి బస్తీల్లో తెలుగు,హిందీ,మరాఠి,కన్నడ,రాజస్తానీ భాషలను మాట్లాడేవారు అధికంగా నివసిస్తున్నారు. అందుకే ఈ ప్రాంతం మినీ భారత్‌ను తలపిస్తోంది. ఏన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టేందుకు వివిధ పార్టీల నేతలు ఇక్కడి ప్రజలమీద చెప్పలేని ప్రేమను ఒలకబోస్తుంటారు. తీరా ఏన్నికలు ముగిసిన తర్వాత తమకేమిపట్టనట్లుగా,కనీసం ఈ ప్రాంతంవైపు ముఖంకూడ చూపకుండా ఉంటారు. ప్రస్తుతం ఆదివారం రోజు ఈ ప్రాంతంలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు. అయితే, ఒక రోజు ముందు పాతబస్తీ ముర్గీచౌక్‌లోని కసారట్టానుంచి జియాగూడవాసులు పెద్ద ఏత్తున తొట్టెలను తీసుకువస్తుంటారు. అసలే గతుకులమయంగా ఉన్న ఈ రోడ్డుగుండా తొట్లెలను తీసుకురావడంతో ఏన్ని ఇబ్బందులు తలెత్తుతాయో చెప్పలేనివి. అయినా స్థానిక ఏమ్మెల్యేగాని, స్థానికి కార్పొరేటర్‌గాని,బల్దియా సర్కిల్ డి.ఎం.సి.గాని ,ఇంజినీరింగ్ అధికారులుగాని,వివిధ పార్టీల నేతలుగాని తమకేమిటపట్టనట్లుగా వ్యవహారిస్తుండడంతో, స్థానిక ప్రజలు వీరిమీద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తంచేస్తున్నారు. నేతలకు ఓట్లు కావాలి.... సమస్యలు తమకు అంటగడుతున్నారంటూ స్థానిక ప్రజలు మండిపడిపోతున్నారు. జియాగూడ ప్రాంతానికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఈ ప్రాంతంలో అత్యధికంగా మద్యం అమ్మకాలు కొనసాగి,ప్రభుత్వానికి మంచి ఆదాయాన్ని సమకూర్చిపెడుతుంది. ఇప్పటికైన స్థానిక ప్రజాప్రతినిధులు, బల్దియా అధికారులు స్పందించి, వెంటనే గతుకులమయంగా మారిన జియాగూడ ప్రధాన రోడ్డును ప్రస్తుతం బోనాల పండుగ వస్తున్నందున,తాత్కలికంగా గుంతలను పూడ్చివేసి, పండుగ తర్వాత ఈ రోడ్డును బి.టి.రోడ్డు లేదా, సి.సి. రోడ్డును నిర్మించేందుకు తగిన చొరవ తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్, బీఆర్ఎస్ నుండి బీజేపీలో చేరుతున్నారు

## గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బీజేపీ తోనే సమగ్ర అభివృాఎద్ధి అని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి,గోపనపల్లి తాండ కు చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజు, సత్య, శ్రీకాంత్, రాజేష్, రామకృాఎష్ణ, కుమార్, గిరి,సుమన్, మణికంత,శ్రీశైలం,వెంకటేష్ గచ్చిబౌలి డివిజన్ లో గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కార్పొరేటర్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ అభివృాఎద్ధి పనులకు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరుతున్నారని అన్నారు..ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృాఎద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృాఎద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం,అభివృాఎద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కునే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృాఎషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,శేఖర్,ప్రభాకర్, ప్రకాశ్ , మహేష్, రమేష్, రంగస్వామి,చిన్న, నర్సింగ్ రావు, శ్రీకాంత్, మధు, నరసింహా ,గోవర్ధన్, సింధు, విష్ణు,సురేష్,శంకర్, స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రియల్టర్ కుందూరు మహేశ్వర రెడ్డి అక్రమ ఆస్తులను ప్రభుత్వం జప్తు చేయాలి

▶▶ నేషనల్ సొసైటీ ఫర్ హ్యూమన్ రైట్స్ (ఎన్ఎస్ హెచ్ఆర్) సభ్యుల డిమాండ్

▶▶ పన్ను ఎగవేతదారుడైన కుందూరు మహేశ్వర రెడ్డిని శిక్షించాలి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ ప్రభుత్వానికి ఆదాయ పన్ను చెల్లించకుండా కోట్లు కూడపెడుతున్న కుందూరు మహేశ్వర రెడ్డి ఆస్తుల పై తక్షణమే విచారణ జరిపి ,అక్రమ ఆస్తులను ప్రభుత్వం జప్తు చేయాలని ఎన్ ఎస్ హెచ్ ఆర్ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు సాయి తేజ కొండిశెట్టి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హైదర్గూడా లోని ఎన్ ఎస్ ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రిపిక, బాధితుడు గణేష్ లతో కలిసి ఆయన మాట్లాడారు. అమాయక ప్రజలను మోసగిస్తూ కుందూరు మహేశ్వర రెడ్డి 2019, 2020 వ సంవత్సరంలో మహేశ్వరం ప్రాంతంలో వేసిన లేఅవుట్లకు రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ (రేరా)నుంచి ఎటువంటి అనుమతులు లేవని చెప్పారు. అయినా వాటిని అమాయకపు ప్రజలకు అగ్రిమెంట్ల పేరిట అంటగట్టి కోట్ల రూపాయలు దండుకున్నాడని చెప్పారు. ఈ అక్రమ వ్యాపారం పై సంభందిత శాఖ తక్షణమే విచారణ జరిపి, జరిమానా విధించాల్సిందిగా డిమాండ్ చేశారు. అలాగే ఇంతటి మోసాలకు పాల్పడుతున్న మహేశ్వర రెడ్డి కి ఇకమీదట సంబంధిత శాఖలు ఏ రకమైన అనుమతులు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. ఈ పన్ను ఎగవేతలపై తాము ఆదాయ పన్ను శాఖకు విచారణ చేపట్టాలని వినతి పత్రం అందచేసి, ఇన్వెస్టిగేషన్ వింగ్ కు ఫార్వర్డ్ చేసినప్పటికీ ఎలాంటి చర్యలు ఇప్పటి వరకు తీసుకోలేదని ఆవేదన చెందారు. అనంతరం సంస్థ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ.. కుందూరు మహేశ్వర రెడ్డి కి సంభందించిన దాదాపు రూ. 250 కోట్ల పైచిలుకు ఆస్తులను సంబంధించిన ఆధారాలను మీడియా ముఖంగా ప్రదర్శించారు.వీటిపై ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. ఇతనిపై పోలీస్ శాఖ వారు పిడి ఆక్ట్ నమోదు చేసి భవిష్యత్తులో ఎటువంటి అక్రమాలకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు వారు విజ్ఞప్తి చేశారు.

## కుషాయిగూడలో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు



కాప్రా, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ జన్మదిన వేడుకలను బుధవారం కుషాయిగూడలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వండాల శివకుమార్ గౌడ్, నేమురి మహేష్ గౌడ్ల అధ్వర్యంలో కెటిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి చర్లపల్లి డివిజన్ పరిదిలోని కుషాయిగూడలో మొక్కలు నాటి ఈసిఐఎల్ సాయిబాబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కుషాయిగూడ బస్ స్టేషన్ వద్ద పార్టీ నాయకులతో కలిసి భారీ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సప్పిడి శ్రీనివాస్రెడ్డి. కనుకరాజ్ గౌడ్ ,నారెడ్డి రాజేశ్వర్రెడ్డి, సార అనిల్ కుమార్, జయక్రిష్ణ, కర్నర్ల రాజు, చక్రపాణిగౌడ్ పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో ఘనంగా జరిగాయి. కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశం మేరకు.. ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో కేటీ రామారావు జన్మదిన వేడుకలు భాగ్యశ్రీ ఫంక్షన్ హాల్లో సీనియర్ నాయకులతో మహిళా నాయకురాళ్లతో కలిసి మొక్కలు నాటి కేక్ కట్ చేసి 1000 మందికి చీరల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులునరేందర్ గౌడ్, లావణ్య, జంగయ్య,మక్కల నర్సింగ్ రావు, హరినాథ్, మన్నే ఉదయ్ యాదవ్, మల్లేష్ యాదవ్, మిరాజ్ భాయ్, లలిత గౌడ్, మట్టి శ్రీనివాస్, బుర్రి యాదగిరి, సీనియర్ కార్యకర్తలు పోచయ్య, పిట్ల రాజు, రాజు గౌడ్, కుమార్,దేవేందర్, అశోక్ , సలీం, బాబా బాయ్, ఆబిద్, రోజా, శశికళ, పద్మ, పద్మలత, స్వరూప, అనురాధ, దుర్గా, దేవి, కొండమ్మ, సంతోషి, రాజ్ కుమారి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో ఘనంగా కే.టీ.ఆర్ పుట్టిన రోజు వేడుకలు

● కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు

● కార్యకర్తలకు మిఠాయిలు తినిపించిన మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కే.టీ.ఆర్ పుట్టిన రోజు వేడుకలు వనస్థలిపురంలో ఘనంగా జరిగాయి. వనస్థలిపురం కాంప్లెక్స్లోని మాజీ కార్పోరేటర్ జిట్టా రాజశేఖర్రెడ్డి కార్యాలయంలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జిట్టా రాజశేఖర్రెడ్డి కార్యకర్తలకు మిఠాయిలు తినిపించి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ యువతరానికి ఆదర్శం, రేపటి తరాలకు ఆశాకిరణం అయిన కేటీఆర్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని ఈ సందర్భంగా జిట్టా రాజశేఖర్రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అబ్బనగోని అజయ్యాదవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

ఎస్కెడినగర్లో సిసి రోడ్డు పనుల పరిశీలనలో కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎస్కెడినగర్ చౌరస్తాలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను కాలనీ వాసుల కోరిక మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యవేక్షించారు. రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా కార్పోరేటర్ కాంట్రాక్టర్కు సూచించారు. అంతేకాకుండా ఎత్తు పల్లాలను సరిచూసుకొని రోడ్డు వేయాలని ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎమ్సి ఎఇ నరేందర్, కాలనీ జనరల్ సెక్రటరీ సుధాకర్రెడ్డి, గౌరవాధ్యక్షులు బొమ్మ రఘురామ్నేత, అమరేందర్రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, బిజెపి నాయకులు అశ్విన్, బిజెవైఎం సెక్రటరీ సురేష్కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## గౌండ్ల ఇందిర బతుకమ్మ పాటలు ఆవిష్కరణ..



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః మన బతుకమ్మ పాటల పుస్తకం పార్ట్2, మరియు 3 లను రవీంద్రభారతిలో ఆవిష్కరించారు. ఇందిర గౌండ్ల ఈ పుస్తకాన్ని రచించారు. భక్తితత్త్వ పారవశ్యం గౌండ్ల ఇందిర కవిత్వంలో ఉంటుంది.ఆమె ఆదరణ, ప్రేమ శ్రోతలను ,పాఠకులను మంత్రముగ్ధులను చేస్తుంది.ఈ పాటల్లో భక్తితత్త్వం ఉంది.ధర్మరక్షణకోసం అక్షరాన్ని ఆయుధంగా చేసారు గౌండ్ల ఇందిర.అమ్మవారు స్వప్నంలో కన్పించి ఆదేశించడం వల్లే తాను ఈ బతుకమ్మ పాటల పుస్తకాన్ని తీసుకువచ్చిన్నట్లు గౌండ్ల ఇందిర పేర్కొన్నారు.తెలుగు వెలుగు సాహితీవేదిక,విశ్వబ్రాహ్మణ వేద పురోహిత పాఠశాల వేముల వాడ ,రాజన్న సిరిసిల్లా నుండి పీవీ పురస్కారాన్ని కూడా గౌండ్ల ఇందిర పొందడం విశేషం.



బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి జిహెచ్ఎంసి తోటి కార్పొరేటర్లతో కలిసి వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కేటీఆర్ కు పూలబోకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## సాయిబాబా నగర్లో స్వర్ణరాజ్ శివమణి పర్యటన



కాప్రా మేజర్ న్యూస్, కాప్రా డివిజన్ సాయిబాబా నగర్ కాలనీలో బుధవారం స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి పర్యటించారు ఈ సందర్భంగా కాలనీలో బోరు సరిగా పనిచేయడం లేదని, మంచినీటి సరఫరా సరిగా రావడం లేదని కాలనీవాసులు కార్పొరేటర్కు వివరించారు. దీంతో వెంటనే స్పందించిన కార్పొరేటర్ జలమండలి అధికారి రోహిత్ ను పిలిపించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. కాలనీలో ఉన్న పార్కులో చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వస్తుందని, రాత్రి వేళలో విధి దీపాలు వెలగడం లేదని కాలనీవాసులు కార్పొరేటర్ తెలిపారు. ఆయన వెంటనే సంబంధిత అధికారులను సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE R. R. DIST AT:HAYATHNAGAR
O.S. No. 533 OF 2024
Between:
I, Maregouni Narasimha, S/o Late Maregouni Shankaraiah, aged about 57 years, Occupation : Labour, R/o H. No. 4-8, Koheda Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District - 501 511, T.S. & Another,
...Plaintiffs
AND
1. The Tahsildar Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District.
2. All concerned. ...Defendants
To,
All concerned
Know all men by these presents that the plaintiffs Maregouni Narasimha & other had filed the above suit against the Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District and All Concerned for Declaring them as Legal Heirs of deceased Late Maregouni Shamantha, Vide 0.5. No. 533 of 2024 on the file of the Principal Junior Civil Judge, Ranga Reddy District at Hayathnagar and the same is posted to 08-08-2024. So, all concerned people are hereby informed that if they got any interest or objection regarding the above case, they may appear before above said Hon'ble court.
AKKI SHEKAR
Advocate

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT HAYATHNAGAR
O.S.No. 529 of 2024
Between:
K. Anasuya Devi & others
.... Plaintiffs Nos.1 to 4
And
E. Shyam Reddy & others
... Defendants
To:
All Concerned ... Defendant No.2
Please take notice that the above named plaintiffs K. Anasuya Devi & 3 others has filed the above said suit for Declaration of Legal Heirs and Successors of Late Ch. Sitaramaiah S/o. Chalamaiah, in respect of all that the piece and parcel of the open land bearing Plot Nos.33, 34, 35 admeasuring 555 sq. yards equivalent to 464 sq.metres, in Survey No.227, 228/2 and 225/3 Parts situated at Pedda Amberpet Revenue Village and Gram Panchayath, Hayathnagar Revenue Mandal, (now Abdullahpurmet Mandal), Ranga Reddy District, under Pedda Amberpet under Registration and Sub District Pedda Amberpet and bounded by: NORTH: Plot No.25' wide road SOUTH: Neighbours land EAST : 30 ft. wide road WEST: Road
That the above case is posted to 12/08/2024, before the above Hon'ble court and if anybody is having any claim over the relief claimed in the suit, they may appear on the above mentioned date, before the above mentioned court at 10:30 A.M, either in person or through counsel and in the absence of any such objection, the Hon'ble court shall proceed further, as per law.
( By Order of the Court )
Sd/ E.VENUGOPAL K.B.N.RAO,
B. SATISH RAJA
Advocates to Plaintiffs,
Vanasthalipuram, Hyderabad-70.
Phone: 9848870359

# చందానగర్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





చందానగర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ వుట్టిన రోజు సందర్భంగా వివేకానంద నగర్ కార్పొరేటర్ రోజా రంగారావు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలను చందానగర్ డా.అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా డా.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కెక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాఫీజ్పేట్ బీఆర్ఎస్ గౌరవ అధ్యక్షులు ,సీనియర్ నాయకులు వాల హరీష్ రావు, కోమాండ్ల శ్రీనివాస్ రెడ్డి. వురుషోత్తం యాదవ్,భాస్కర్ రావు,కొండల్ రెడ్డి,మిద్దెల మల్లారెడ్డి,భద్రన్న బిఎస్ఎన్ కిరణ్ యాదవ్, రవీందర్ యాదవ్, తిరుమలేష్, గోపరాజు శ్రీనివాస్. జంగయ్య బాబుమోహన్ మల్లేష్.జనార్దన్ గౌడ్.బాబాయ్, జమీర్. గణేష్ రెడ్డి,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సాంప్రదాయాలు కాపాడాలి

## బిజెపి మహిళ నేత చెన్నమనేని స్రవంతి



హైదరాబాద్, మేజర్ న్యూస్: సాంప్రదాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి



అన్నారు. బుధవారం రోజున ఉదయం కొండా పూర్ ఏ ఎంబి మాల్ పక్కన దుర్గామాత టెంపుల్ లో ఆషాడ మాసం సం దర్భ ంగా గోరింటాకు కార్య క్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా చెన్నమ నేని స్రవంతి మాట్లా డుతూ సనాతన ధర్మంలో ఆషాడ మాసంలో మహి ళలకు గోరింటాకు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆషాడ మాసంలో ఆడ పిల్ల గోరిం టాకు వూసుకుని సాంప్ర దాయం ఉంటుం దన్నారు. ఈ కార్య క్రమ ంలో మహి ళలు ఉత్సాహంగా పాల్గొ నడం అభినం దనీ యమ న్నారు. శేరిలిం గంపల్లి నియోజక వర్గ మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన వారు కే .పద్మ, వినీత, మేరీ. ఈ కార్యక్రమంలో నవత, రేణుక, పార్వతి ,పద్మ, పావని, జ్యోతి, తులసి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యల పట్ల మాట్లాడే హక్కు గత ప్రభుత్వానికి లేదు

- కార్మికులను నమ్మించి వంచించిన చరిత్ర గత ప్రభుత్వానిది
- ఆర్టీసీ కార్మికుల పట్ల మాజీ మంత్రి హరీష్ రావు సవతి ప్రేమ చూపించడం విడ్డూరంగా ఉంది
- టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కమిటీ

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :అదికారంలో ఉన్న ప్పుడు ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండ ద్రోహం చేసిన గత ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మికుల సమస్య పట్ల మాట్లాడే హక్కు కోల్పోయారని టీవీ ఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి సి రాష్ట్ర కమిటీ నాయకులు కె రాజిరెడ్డి అన్నారు . ఆర్టీసీ కార్మికుల పట్ల సవతి ప్రేమ చూపిస్తూ నేడు మాజీ మంత్రి హరీష్ రావు అసెంబ్లీలో తప్పుడు సమాచారం ఇవ్వడాన్ని రాష్ట్ర కమిటీ తరవున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. సర్క్యూలర్ నెం పిడి 06/2022 తేది 04-07-2022 ద్వార దశాబ్ద కాలం 1978 నుండి చనిపోయిన కుటుంబ సభ్యుల పిల్లలకు రెగ్యులర్ ప్రాతిపధికంగా ఇచ్చే ఉద్యోగాలను పై సర్క్యూలర్ ద్వార కన్సాలిడేటెడ్ ఫే కింద నియామాకాలు చేపట్టింది అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు రెగ్యులర్ ప్రాతిపాధకన ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుండే. సర్క్యులర్ నెం పిడి 8/2022 తేది 9-8-2022 ద్వార కన్సాలిడేట్ ఫే క్రింద నియామాకాలు చేపట్టడం జరిగింది. 2022-2023 లో 168 మంది సెక్యూరిటి వారిని మరియు 813 మంది కండక్టర్లను కన్సాలిడేట్ పైన నియమించడం జరిగింది. వాస్తవాలు ఈ విధంగా ఉంటే మాజీ మంత్రి హరీష్ రావు రెగ్యులర్ ప్రాతి ప్రాతిపాధికన నియామాకాలు చేసింది కాని కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రెగ్యులర్ గా ఇచ్చే ఉద్యోగాలను కన్సాలిడేట్ ఫే మెంట్ పైన నియామాకాలను చేస్తుందని అసెంబ్లీలో తప్పుడు సమాచారం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ వచ్చిన 2014 లో 57 వేల మంది ఉన్న కార్మికులు అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన విలీన బిల్లులో 43 వేలు గా పేర్కొన్నారు.అంటే 14 వేల మంది కార్మికులు రిటైర్ మరియు ఇతర కారణాల వలన తగ్గారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో 14 వేల మంది కార్మికులు తగ్గినా ఒక్క నియామాకం చేపట్టకుండ ఆ పనిభారాలను మిగిలిన కార్మికుల పైన వేసిందని ఆరోపించారు.



14 నుండి 16 గంటల వరకు కార్మికులపై కార్మికులపై పని భారం పెంచిందన్నారు . కాని మాజీ మంత్రి హరీష్ రావు మా ప్రభుత్వంలో 8 గంటలు ఉన్న పని గంటలను కాంగ్రేస్ ప్రభుత్వం 14 నుండి 16 గంటలకు పెంచారు అని చెప్పడాన్ని ఖండిస్తు న్నాము. ఆర్టీసి కార్మకుల జీతాల నుండి రికవరీ చేసిన డబ్బులను సి సి ఎస్ కు చెల్లించకుండ దివాల తీయించింది గత టీఆర్ఎస్ ప్రభుత్వం.7 రోజుల లోవు వచ్చే లోన్స్ 2 సంవత్సరాలైన రాకుండ చేసి ఇబ్బందుల పాలు చేసిన గత ప్రభుత్వం ఆఖరికి హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన బేకాతర్ చేసిందని పేర్కొన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంత డబ్బు చెల్లించి సమస్య పరిష్కరించి లోన్స్ రెగ్యులరైజ్ చేసింది కాంగ్రేస్ ప్రభుత్వం. కార్మికుల పిఎఫ్ డబ్బులు కూడ వాడుకున్న చరిత్ర గత ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. రెండు వేతన సవరణలు ఇవ్వకుండ ఆర్టీసి కార్మికులను ఆర్ధిక ఇబ్బందులకు టిఆర్ఎస్ ప్రభుత్వం గురి చేసిందనీ ఆరోపించారు. ఆర్టీసిలో యూనియన్లను లేకుండ చేసింది ప్రభుత్వం హై కోర్టు నుండి ఆదేశాలు ఇప్పించినప్పటికి అమలు చేయకుండ కాలయాపన చేసిన ఘనత గత ప్రభుత్వానిదని తెలిపారు. 15-9-2023 నాడు గెజిట్ నోటిఫికేషన్ వచ్చినప్పటికి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 9-10-2023 వరకు 25 రోజుల సమయం ఉన్నప్పటికి టిఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అపాయింటెడ్ డే ప్రకటించ లేదనీ ప్రశ్నించారు.

## సుఖమంచికి తంగిరాల పురస్కారం ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః సుఖమంచి కోటేశ్వరరావుకు 25వ తంగిరాల క్రిష్ణప్రసాద్ స్మారక రంగస్థల పురస్కారాన్ని ప్రదానం చేసారు.ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ వద్దేశోభనాద్రీశ్వరరావు హాజరయ్యారు. సుఖమంచిని అభినందించారు. 25మంది సాహితీవేత్తలను ఈ సందర్భంగా సత్కరించారు. నాటకాల్లో నటించడం, ,సినిమాలకు సంభాషణలు రాయడం సుఖమంచి ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తాయని మాజీ ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని తంగిరాల ట్రస్టు ఛైర్మెన్ కవి తంగిరాల చక్రవర్తి నిర్వహించారు. ఈకార్యక్రమం విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో నిర్వహించిన్నట్లు తంగిరాల ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

## చలో ఇంద్ర పార్క్ మహా ధర్నాను జయప్రదం చేయాలి : ఉమా మహేష్



కొంపల్లి మేజర్ న్యూస్ : భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదిన తలపెట్టిన చలో ఇంద్ర పార్క్ మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి భవన నిర్మాణ కార్మిక సంఘం జగద్గిరిగుట్ట అధ్యక్షులు ఉమా మహేష్ కార్మికులకు పిలువునిచ్చారు. బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని జగద్గిరిగుట్ట ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక అడ్డా వద్ద ఉమా మహేష్ కార్మికులను కలిసి మాట్లాడుతూ సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు ఇచ్చే గుర్తింపు కార్డులను ఇంప్రెషన్ పాత పద్ధతిలోనే కొనసాగించాలని, ప్రమాదవశాత్తు కార్మికులు చనిపోతే 10 లక్షల రూపాయలు చెల్లించాలని, సహజ మరణం పొందినట్లయితే 5 లక్షలు చెల్లించాలని ప్రతి అడ్డాలో మౌలిక సదుపాయాలను కల్పించాలని, 58 సంవత్సరాల పైబడిన కార్మికులకు పింఛను 4వేల రూపాయలు ఇచ్చి కార్మికుల ఆదుకోవాలని, భవన నిర్మాణ కార్మికులు అందమైన భవల అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నప్పటికీ సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో.. కిరాయి కట్టలేక, పనులు దొరకక ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలన్న తదితర డిమాండ్లతో చేస్తున్న ధర్నాను భవన నిర్మాణ కార్మికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు వి. హరినాధరావు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాసులు, భవన నిర్మాణ నాయకులు సామ్యూల్, రాములు, ముసలయ్య, రవి, ఆశయ్య, ఆరోగ్యం, పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## 'గ్రంథాలయాల విశిష్టత' పై కవిసమ్మేళనం.



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః గ్రంథాలయాల విశిష్టతపై కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు కామన్‌డయాస్ సంస్థ అధ్యక్షులు తంగె ళ్ళపల్లి కనకాచారి ఓ పత్రికా ప్రకట నలో తెలిపారు. ఆగస్టు 4న ఆదివారం ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 1గం. వరకు ఈ కవిసమ్మేళనం ఉంటుందని తెలిపారు. కవిత్వం చదివినవారికి వర్ధమాన రచయితల సాహిత్యపుస్తకాలను అందజేస్తామన్నారు. గెట్‌టుగెదర్‌గా లా ఉండే ఈ కార్యక్రమంలో కవులు స్వచ్ఛంధంగా పాల్గొనాలని, ఎలాంటి భేషజాలు లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో జరిగే ఈ కవిసమ్మేళనంలో పాల్గొని కవులు కవిత్వానికి నీరాజనాలు ఇవ్వాలని, ప్రజల్లోకి గ్రంథాలయాల విశిష్టతను తీసుకువెళ్ళేందుకు తమ వంతు అక్షర సాయం చేయాలని తంగెళ్ళపల్లి కోరారు.

# ఎమ్మెల్యే గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ మహిళాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి డివిజన్ కి చెందిన బీఆర్ఎస్ పార్టీ మహిళ నాయకులు ఎమ్మెల్యే ఆరెక పూడి గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరేకపూడి గాంధీ మాట్లాడుతూ మహిళల చూపు కాంగ్రెస్ వైపు అని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అందిస్తున్న ప్రజాపాలన చూసి ఆకర్షితులై చాలా మంది బీఆర్ఎస్ పార్టీ ని విడి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు. మహిళలు పెద్ద ఎత్తున చేరడం సంతోషంగా ఉంది, కాంగ్రెస్ పార్టీ లో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కలిపిస్తామని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయలని, ఒక వారధిగా పని చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం అని, కాంగ్రెస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని అన్నారు.ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు సైనికుడిగా పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అందరికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటామని, ప్రతి ఒక్కరం కష్టపడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. కూకట్ పల్లి డివిజన్ అభివృద్ధి కి అందరం కలిసి సమిష్టి కృషి చేయాలని సూచించారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని అన్నారు. కూకట్ పల్లి డివిజన్ లో ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన మహిళ నాయకులు శ్రావణి రెడ్డి, శ్రీజ్యోతి, పుష్ప ,కుమారి, ఇంద్ర, పద్మ, నాగ లక్ష్మి, సావిత్రి , రామ లక్ష్మి , లక్ష్మి, పద్మ , కరుణ శ్రీ, శోభా, భూలక్ష్మి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# మైనారిటి నిరుపేద మహిళ ఇంటిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



సైఫా బాద్/మేజర్ న్యూస్ : ఇంట్లో లేని సమయంలో తెలిసిన వ్యక్తులు తమ ఇల్లును కూల్చి చేశారని తగిన సాక్షాదారాలతో స్థానిక పోలీసులకు పిర్యాదు చేస్తే అక్కడి పోలీసులు తనపైనే కేసు నమోదు చేస్తానని హెచ్చరించారాని మైనారిటి నిరుపేద గృహిణి శభానాబేగం ఆరోపించారు. హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆమె పిల్లలతో కలిసి మాట్లాడుతూ.. సంఘారెడ్డి జిల్లా, సదశివపేట, మునిపల్లె, బోడపల్లి గ్రామం లోని తన ఇంటిని తాము లేని సమయంలో స్థానికులు అయిన ఓటి ఈరన్న, ఓటి సంఘున్న, శ్రీనివాస్, రామకృష్ణ నలుగురూ తమ ఇంటిని కూల్చి వేయడమే కాకుండా ఆక్రమించారాని, ఇదే విషయం అయి స్థానిక పోలీసులకు పిర్యాదు చేయగా తిరిగి తనపైనే కేసు వేసి జైల్లో వేస్తామని భేడిటించారని శభానా భేగం ఆరోపించారు. గ్రామంలో పెద్దమనుషులు సమక్షంలో వారిని నీలాదీయగా తిరిగి నాపై, పిల్లల పైన దాడికి దిగారాని దుఃఖపర్యంతమ య్యారు.ఇదే విషయంలో స్థానిక సిపిఐ పార్టీ తన కుటుంబానికి అండగా నిలిచిందని ఆమె పేర్కొన్నారు.తనకు, కుటుంబసనికి వారినుండి ప్రాణ హాని ఉన్నందున ప్రభుత్వం రక్షణ కల్పించి న్యాయం చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకుని తన ఇల్లు తిరిగి నిర్మించి, దొషులను కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలనీ శాభానా భేగం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

# వికలాంగుల ఆత్మ గౌరవాన్ని కించపరిచిన స్మిత సబర్వాల్ పై చర్యలు తీసుకోవాలి

## తెలంగాణ వికలాంగుల సంఘాల జేఏసీ నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వికలాంగులను కించపరిచేలా వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యాఖ్యానించిన ఐఏఎస్ స్మిత సబర్వాల్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ వికలాంగుల సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ నారాయణ నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జేఏసీ నేతలు ఎం గంగారం ,టి కొమురయ్య ,కె రాజ్యలక్ష్మి, పూల నాగరాజులతో కలిసి ఆయన మాట్లాడారు. సామాజిక మాధ్యమంలో శారీరక సామర్థ్యం లేని వారిని అఖిలభారత సర్వీసులలో ఎలా తీసుకుంటారని స్మిత మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. ఈమె వ్యాఖ్యలు దివ్యాంగ సమాజాన్ని అవమానపరిచేలా ఉన్నాయని చెప్పారు. భావవ్యక్తీకరణ స్వేచ్ఛ ఉన్న ,ఇతరుల హక్కులకు భంగం కలగకూడదనే విషయం కలెక్టర్ హోదాలో ఉన్న ఆమెకు తెలియకపోవడం విచారకరమని ఆవేదన చెందారు. దేశంలో ఎంతోమంది వికలాంగులు జనరల్ కేటగిరిలో ఐఏఎస్ గా నియమితులై ప్రజలకు సేవ చేస్తున్న విషయం ఈమెకు తెలియకపోవడం విచారకరమన్నారు. ఈమె మానసిక స్థితి సరిగ్గా లేక తమను కించపరిచేలా మాట్లాడటం గురిగింజ సామెతను గుర్తు చేస్తుందన్నారు. సివిల్ సర్వీస్ ప్రవర్తన నియమావళి 1968 రూల్ 7 (1 ),వికలాంగుల హక్కుల చట్టం – 2016 ప్రకారం, కోర్టు ధిక్కరణ కింద మరియు ఐటి చట్టం ప్రకారం ఈమె పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు వికలాంగుల సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర ప్రతిపక్ష పార్టీల నేతలు దీనిపై స్పందించాలని కోరారు. లేకుంటే స్మితా సబర్వాల్ ఇంటిని ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

# సాధన స్రవంతి -ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గరికపాటి ప్రభాకర్ రచించిన సాధన స్రవంతి సంపుటిలు సంగీతాన్ని సులభతరం గా నేర్చుకోవచ్చున్న అవగాహన కలుగుతుందని ప్రఖ్యాత సినీ గీత రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వర రావు ప్రశంసించారు శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై ఏస్.ఏస్.మ్యూజిక్ అకాడమీ నిర్వహణ లో ప్రభాకర్ రచించిన సాధన స్రవంతి రెండు భాగాలు ఆవిష్కరణ సభ జరిగింది ముఖ్య అతిథిగా జొన్నవిత్తుల సంపుటి ల ను ఆవిష్కరించి మాట్లాడారు గతం లో శాస్త్రీయ సంగీతం గురించి ఎన్ని గ్రంథాలు వున్నప్పటికీ ప్రభాకర్ రచించిన సాధన స్రవంతి ఈ కాలానికి అనుగుణంగా నేటి సంగీత ప్రియులకు ప్రీతి కరం గా వుందని అన్నారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ ఈ సంపుటిలను ప్రాచుర్యం లోకి తేవాలని అయన సూచించారు. ప్రభాకర్ రాబోయే తరాలు కు శాస్త్రీయ సంగీత అవగాహన కోసం రాసిన సంపుటులు అయన దార్శనికత కు నిదర్శనం అన్నారు. మృదంగం వాయిద్య నిపుణులు రామ చంద్ర శర్మ మాట్లాడుతూ ప్రభాకర్ సినిమా సంగీతం లోకి వెళ్లకుండా శాస్త్రీయ సంగీత ప్రచారం చేస్తున్నారనీ కొనియాడారు. ప్రభాకర్ స్వాగతం పలుకుతూ ప్రాథమిక దశ లో గురువులు వొక్క రాగాన్ని నేర్పుతున్నారు అని అదే శిష్యులు కొనసాగిస్తే ఇతర రాగాల పై అవగాహన లోపిస్తుందన్నారు.వారి కోసం సాధన స్రవంతి వెలువరించాననీ తెలిపారు. చిత్ర కారిణి నీలిమ సభలో పాల్గొన్నారు.తొలుత రాగా లయ,స్వరాలయ సంస్థలకు చెందిన విద్యార్థులు శాస్త్రీయ సంగీత ఆలాపన హృద్యం గా సాగింది

# అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి జోన్ జోనల్ కమిషనర్ గా నియమితులైన అపూర్వ చౌహాన్ ని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ చేసిన, పలు అభివృద్ధి పనుల పై సమీక్షా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని కూకట్ పల్లి (పార్ట్), వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై జోనల్ కమిషనర్ తో చర్చించారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని అన్నారు. అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని తెలిపారు.వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కోరారు. వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని కోరారు. మాన్ సున్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ చౌహాన్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని చెప్పారు. అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. దీని పై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# ఎంబీసీ చైర్మన్‌ను కలిసిన తెలంగాణ వీరభద్రీయ(వీరముష్ఠి) కేంద్ర సంఘం సభ్యులు





హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో డి ఎస్ ఎస్ భవన్ హైదరాబాద్ నందు అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ మరియు అభివృద్ధి సమావేశం లో ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ , కె. అలోక్ కుమార్ (సీఈవో) లను మర్యాదపూర్వకంగా కలుసుకున్న తెలంగాణ వీరభద్రీయ(వీరముష్ఠి) కేంద్ర సంఘం సభ్యులు ఈ సందర్భంగా ఎంబీసీ కులాల స్థితి గతులు తెలుసుకొని వారి యొక్క డిమాండ్స్ మరియు వారి జీవన శైలిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికీ సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరారు. అనంతరం తెలంగాణ వీరభద్రీయ(వీరముష్ఠి) కేంద్ర సంఘం అధ్యక్షుడులు కాటపల్లి .వీరాస్వామి , ప్రధాన కార్యదర్శి చెవ్వ కొండయ్య , కోశాధికారి కాటపల్లి రవికుమార్ , కార్యదర్శి కడెం జంగయ్య , జాతీయ సంఘం కోశాధికారి కాటపల్లి గండిస్వామి , అధికార ప్రతినిధులు కాటపల్లి ఎల్లేష్ (ప్రెస్) చెవ్వ చిత్తరంజన్ మరియు చింతల్ ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి గంగాధర్ , లు ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ , కె. అలోక్ కుమార్ (సీఈవో) కు శాలువతో సన్మానం చేసి కేంద్ర కమిటీ గోల్డెన్ జూబ్లీ సావనీర్ “వీర విజయం” సంచికను అందచేశారు.

# ఘనంగా దర్గా చిన్న గౌడ్ జన్మదిన వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :దర్గా చిన్న గౌడ్ జన్మదినం సందర్భంగా పల్లెల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ , విజయ్ శ్రీనివాస్ గౌడ్ ,రామరాజు లు బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఎలియనోర్ ఇంటర్నేషనల్ ఫ్యాషన్ ఫండ్ రైజింగ్



మాదాపూర్ మేజర్ న్యూస్ : శ్రవణ్ కుమార్ మరియు రెడీ.సెట్.గోతో నిధుల సేకరణ కోసం ఎలియనోర్ 1.0 ఫ్యాషన్! నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ తో కలిసి సమర్పించబడిన ఈ చొరవ, తెలంగాణ రాష్ట్ర చరిత్ర మరియు చైతన్యానికి అంకితమైన కళ సంస్కృతికి సంబంధించిన వేడుక. మంగళవారం, 23 జూలై 2024న హై టెక్ సిటీ పక్కన ఉన్న ప్రపంచ-స్థాయి కన్వెన్షన్ సెంటర్ హెఐసిసి లో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ ఈవెంట్ ద్వారా వచ్చే ఆదాయం జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఆపదలో ఉన్న పిల్లలకు సహాయం చేయడానికి వ్యూహాత్మక జోక్యానికి ఉపయోగించ బడుతుంది. శక్తివంతమైన సంగీతం, నృత్యం, పిల్లల కళలు, చేతిపనుల నిశ్శబ్ద వేలం మరియు లబ్ధిదారుల పాఠశాల నుండి పిల్లలు కలిసి చేసిన థియేటర్ ప్రదర్శనతో పాటు ప్రత్యేకమైన ఆక్వా ఎతిలో ఫ్యాషన్ షోను అందించినందున ఈ ఈవెంట్ ఒక రకమైనది. . ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ శ్రవణ్ కుమార్ సాయంత్రం థీమ్కు అనుగుణంగా ప్రత్యేకమైన సేకరణను అందించారు, ఇది భారతీయ ఫ్యాషన్ యొక్క కాలిడోస్కోప్, బ్రిటీష్ పాలనలో భారతదేశంలోని దుస్తుల పోకడలను ప్రతిబింబిస్తుంది, దాని తర్వాత స్వదేశీ ఉద్యమం, ఆపై రాజరిక వృత్తాల అద్భుతమైన సొగసు, మరియు చివరకు ఆధునిక భారతీయంతో ముగుస్తుంది.సంయుక్త మీనన్, ఫరియా అబ్దుల్లా, మిస్ ఇండియా వరల్డ్ 2023 నందినీ గుప్తా, సిమ్రాన్ చౌదరి, యుక్తి తారాజ, సాన్వే మేఘన, శివాత్మిక



రాజశేఖర్, ప్రాంతవు ప్రముఖ సినీ పరిశ్రమలకు చెందిన అనేక మంది తారలతో పాటు మోడల్స్ ఆకర్షణీయంగా ఉండటంతో ర్యాంప్ ప్రాణం పోసుకుంది. దీప్తి వర్మ, భరత్ గార్లపాటి, రాహుల్ విజయ్ మరియు ఇతరులు - కలిసి పిల్లల సమగ్ర అభివృద్ధికి సహాయం చేయడంలో కళల ప్రాముఖ్యతపై దృష్టి సారించడంలో సహాయపడుతున్నారు.సాయంత్రం విజయాన్ని ప్రతిబింబిస్తూ, నిధుల సమీకరణ నిర్వాహకులు ఎలియనార్ ఇంటర్నేషనల్కు చెందిన స్రవంతి కందాడి ఇలా వ్యాఖ్యానించారు, 700 మంది పిల్లలకు వారి కళాత్మక ప్రతిభను అన్వేషించడానికి మరియు వారి కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరచడానికి అవసరమైన వనరులను అందించడం మా లక్ష్యం. అందరి ఉనికి మరియు మద్దతు. హాజరైనవారు మరియు ఆదాయం ఈ యువ జీవితాలలో గణనీయమైన మార్పును కలిగిస్తుంది, సమాజంలోని మరింత విశేషమైన వర్గాల సహాయంతో ప్రకాశవంతమైన భవిష్యత్తులను రూపొందించడానికి అటువంటి జోక్యం యొక్క అవసరాన్ని నొక్కి చెప్పగలిగినందుకు మేము ఒక బృందంగా గర్విస్తున్నాము. ఫ్యాషన్ షో యొక్క థీమ్పై ఫ్యాషన్ మాస్ట్రో శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, మా బృందం భారతదేశంలో స్వాతంత్ర్యానికి ముందు, స్వాతంత్ర్య పోరాట కాలం మరియు స్వాతంత్ర్యానంతర కాలం గురించి చాలా పరిశోధనా విషయాలను సేకరించింది. నిజాంలు మరియు అంతకు మించి ఉన్నవారు ఈ ప్రదర్శ నకు వచ్చినందుకు చాలా సంతోషి స్తున్నాము మరియు విశ్వసనీయమైన బృందంతో అనుబంధం చబడినందుకు మేము చాలా సంతోషిస్తున్నాము. రూబిన్ చెరియన్, జనరల్ మేనేజర్, నోవాటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ ,నోవోటెల్ హైదరాబాద్ కన్వెన్షన్ సెంటర్ లో, శ్రవణ్ కుమార్ చొరవతో కలిసి నిధుల సేకరణ కోసం ఫ్యాషన్ని అందించడం మాకు విశేషం ఒక ఉదాత్తమైన కారణానికి మద్దతు ఇస్తూనే, వ్యూహాత్మక జోక్యాల ద్వారా అవసరమైన పిల్లలను బలోపేతం చేయడానికి మరియు ఉద్ధరించడానికి ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి మేము గర్విస్తున్నాము.

# మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్లో గురు వందనం కార్యక్రమం




దుండిగల్ మేజర్ న్యూస్ : మైసమ్మగూడ లోనే మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురు పౌర్ణమి సందర్భంగా బుధవారం గురువందనం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ పి భాస్కర్ యోగి పాల్గొని కళాశాల అధ్యాపకులను ఉద్దేశించి, గురుపౌర్ణమి విశిష్టతను గురువుల ప్రాధాన్యతను వారికి ఉండవలసిన లక్షణాలను తెలియజేశారు. భారతీయ సంస్కృతి అన్ని సంస్కృతుల కన్నా ఏ విధంగా అత్యున్నతి కలిగి ఉన్నదో వివరించారు. వ్యాస మహర్షి గురువుగా ఔన్నత్యాన్ని వివరించి నేటి సమాజానికి గురువు బాధ్యతలను వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ కళాశాలలో గురువందనం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం కొత్త విద్యా విధానంలో భాగమని చెప్పారు. కన్వీనర్లు శ్రీకాంత్, ఖలీదు బేగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీన్ లు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## పురానాపూల్ పూలేకోన గీతాపారిశ్రామిక సహకార సంఘంలో ఘనంగా మాతేశ్వరి అమ్మవారికి బోనాల పూజలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రతి ఏటా పురానాపూల్‌లోని పూలేకోన గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఈసారికూడ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల వేడుకలు సంఘం అధ్యక్షులు కొత్త నవీన్‌కుమార్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి నిర్మల నీలకంఠం గౌడ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సహకార సంఘంలోగల మాతేశ్వరిని ప్రత్యేకంగా ఆలంకరించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి తొట్టెలను,బోనాలను,పోతురాజుతోకలిస సమర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు బి. భాస్కర్‌గౌడ్,చంద్రశేఖర్‌గౌడ్, మాణిక్యంగౌడ్, నిర్మల ప్రవీణ్‌గౌడ్, బి. ఆశోక్‌గౌడ్, ఏ.శ్రీనివాస్‌గౌడ్, మధుగౌడ్, కె. శ్రీనివాస్‌గౌడ్,పంజాల ఆశోక్‌గౌడ్, ఎం.శివాగౌడ్,జి.రాజు,మనుజేందర్ గౌడ్,ఏ.శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇన్నోవేషన్ కార్యకలాపాల కోసం టీ హబ్‌తో భాగస్వామ్యం చేసుకున్న బియాండ్4




హైదరాబాద్,మేజర్ న్యూస్: భారతదేశంలోని ప్రముఖ ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్ టీ హబ్ తో బేయాండ్4 అవగాహన ఒప్పందం (ఎంఓయు) పై సంతకం చేసింది. బియాండ్ మలేషియాలో ఉన్న బహుళ-స్థాయి యాక్సిలరేటర్ ఎకోసిస్టమ్ వ్యవస్థ. ఇది ఇండియన్ ఎసెన్ స్టార్టప్ సమ్మిట్ ద్వారా ఫెసిలిటేట్ చేయబడింది. ఐదు కీలక రంగాలపై దృష్టి సారించడం ద్వారా ఇండియా, మలేషియా దేశాలలో స్టార్టప్లకు గొప్ప ప్రయోజనం చేకూర్చేందుకు సిద్ధమైంది. క్రాస్-బోర్డర్ స్టార్టప్ సహకారం,భాగస్వామ్య నైపుణ్యం ద్వారా ఆవిష్కరణలను పెంపొందించ డానికి, విజ్ఞానం ఉత్తమ అభ్యాసాలను మార్పిడి చేసుకోవడానికి సహాయక పర్యావరణ ఎకోసిస్టమ్ ను సృష్టిస్తుంది. ఈ చొరవ ఇన్వెస్ట్మెంట్ ఫెసిలిటేషన్ వ్యూహాలు,నియంత్రణ సమ్మతి, స్థానిక నెట్వర్క్లకు ప్రాప్యతతో కీలకమైన మద్దతును అందించడం ద్వారా మార్కెట్ ప్రవేశాన్ని క్రమబద్ధీకరిస్తుంది, కొత్త ప్రాంతాలకు విస్తరణను సులభతరం చేస్తుంది. వ్యాపార విస్తరణ మద్దతు స్టార్టప్లు ఒకదానికొకటి మార్కెట్లలో కార్యకలాపాలను స్థాపించడంలో మరియు అభివృద్ధి చేయడంలో సహాయపడటా నికి మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది, వాటి అంతర్జాతీయ స్థాయిని పెంచుతాయి. ఏంఓయు సంతకం కార్యక్రమంలో ఎస్టీ భువనేశ్వర్, సిఈఓ బియాండ్ 4 మలేషియా, ఇష్వరక్ అక్రం బిన్,కల్యాణ, రాజశేఖరన్,టీ హబ్ సిఈఓ మహంకాళి శ్రీనివాస్ రావు, ఇండియా స్టార్టప్ సమ్మిట్ నుండి అధికారులు సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. టీ హబ్ సిఈఓ మహంకాళి శ్రీనివాస్ మాట్లాడుతూ,బియాండ్ తో ఈ భాగస్వామ్యం ఇండియా,మలేషియాల మధ్య బలమైన, డైనమిక్ స్టార్టప్ ఎకోసిస్టమ్ పెంపొందించడంలో ఒక ముఖ్యమైన అడుగు.మా ప్రయత్నాలుఆవిష్కరణ లను ప్రోత్సహిస్తాయి, పెట్టుబడులను సులభతరం చేస్తాయి అన్నారు.

## రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.రియాజ్‌ను సత్కరించిన టి.ఎన్.జి.వోస్ సెంట్రల్ యూనియన్ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా. రియాజ్‌ని టి.ఎన్.జి.వోస్ సెంట్రల్ యూనియన్‌కు నూతనంగా ఏన్నికైన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.హుస్సేనీ (ముజీబ్ ) గారిని డా. రియాజ్ బుధవారం నాంపల్లి గృహకల్పలోని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో ప్రత్యేకంగా కల్సి వారికి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. రియాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యోగుల త్యాగాలను మరువరానివని,ఉధ్యోగులవల్లనే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన గుర్తు చేశారు. ఉద్యమకాలంలో ఉద్యోగులతోకల్సి పనిచేసిన మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. నూతన అధ్యక్ష,కార్యదర్శులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్,ఎస్.ఎం.హుస్సేనీలు ప్రత్యేకంగా డా. రియాజ్‌ను ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేసి, గ్రంథాలయ సంస్థ పూర్తిగా అభివృద్ధి చెంది,దేశంలోనే ఆదర్శంగా ఉండేవిధంగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం సహా అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు రామారావు, హైదరాబాద్ నగర అధ్యక్షులు కె.శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్‌కుమార్,నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్,,ధన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడల ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.. శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు

కొంపల్లి మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వాడవాడల ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేటీఆర్ పేరు మీద అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి, మొక్కలు నాటి కేటీఆర్ పై తమకున్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. బుధవారం అసెంబ్లీలో కేటీఆర్ ను మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రాజకీయ రంగంలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో మరింత ఉత్సాహంగా పాల్గొనాలని, దేవుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని వారు ఆకాంక్షించారు.

## వివేకానంద హైస్కూల్‌లో ఉత్తీర్ణుడై ముంబై ఐఐటిలో సీటు సాధించిన విద్యార్థిని సత్కరించిన గాదె శ్రీనివాస్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్ ఉషోదయకాలనీలోగల వివేకానంద హైస్కూల్‌లో పదవ తరగతిలో ఉత్తీర్ణుడైన విద్యార్థి నారా మురారి ముంబైలో ఐ.ఐ.టి.లో సటును సంపాదించుకున్న నేపథ్యంలో ప్రత్యేకంగా పాఠశాల కరస్పాండెంట్ గాదె శ్రీనివాస్‌రెడ్డి తమ పాఠశాలలో ఐఐటి సీటును సాధించిన నారా మురారిని,అతని తల్లిదండ్రులను ప్రత్యేకంగా ఆహ్వానించి, ఘనంగా సత్కరించి, నారా మురారికి రూ.5,116ల పారితోషికాన్ని అందజేసి అభినందించారు. నారా మురారిని అభినందించిన వారిలో రిటైర్డ్ డి.ఈ.ఓ. కృష్ణారావు, చైర్మన్ కమలేష్‌కుమారి,న్యూ ఏడ్యుకేషనల్ అకాడమి అధ్యక్షురాలు రేష్మారెడ్డికూడ ప్రత్యేకంగా శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాదె శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు జె. వెంకట లక్ష్మినరసింహారెడ్డి,జె.వెంకటరెడ్డిల జ్ఞాపకార్థం 2023-24 సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన ఆయూష్‌రావుకు,ప్రత్యేకంగా కమలేష్‌కుమారి రూ.1,116ల నగదును అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రయీస్ వందన సమర్పణ గావించారు. చివరగా జాతీయగీతంలో సభ కార్యక్రమం ముగిసింది.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయి : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం ఆరాటపడే అవసరం, పోరాటం చేసే అవసరం లేదని కష్టపడి పని చేస్తూ పోతే పదవులు వాట%శీ%తట అవే వస్తాయని కూకట్ పల్లి నియోజకవర్గం ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని భరత్ నగర్ లోని హరిహర క్షేత్రం దేవాలయం కమిటీ చైర్మన్ గా పట్లోళ్ల నాగిరెడ్డి కమిటీ సభ్యులు బుధవారం రమేష్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో పదవుల పండుగ ప్రారంభమైందన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్కరికి గుర్తింపు గౌరవం లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గ నిర్దేశకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి కూకట్ పల్లి ప్రజలే కారణం అన్నారు. కార్యక్రమానికి హాజరైన మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో పనిచేసిన వారిని గుర్తుపెట్టుకుంటుందన్నారు. ఆలయ చైర్మన్ నాగిరెడ్డి మాట్లాడుతూ భరత్ నగర్ కాలనీలో పోచమ్మ టెంపుల్ నిర్మించిన తనకే ఆలయ నిర్వహణలో భాగస్వామ్యం లేకుండా చేయడం గత ప్రభుత్వంలో జరిగిందన్నారు. ఈ సందర్భంగా రమేష్, హరి వర్ధన్ ఆలయ కమిటీని అభినందించారు ఆలయాల అభివృద్ధికి కమిటీ గట్టిగా కృషి చేయాలి అన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము తూము వేణు, సీనియర్ నాయకులు గొట్టేముక్కల వెంకటేశ్వరరావు , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ నాయకురాలు పుష్ప రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోచమ్మ విగ్రహా ప్రతిష్ట గోడపత్రిక ఆవిష్కరణ

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : కర్మన్ ఘాట్ లోని శ్రీ పోచమ్మ విగ్రహా ప్రతిష్ట నూతన దేవాలయ ప్రారంభం కార్యక్రమం ఆగస్టు 6 నుండి 10వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఎరుకల విశ్వనాథ్ గౌడ్ తెలిపారు. బుధవారం ఆలయ ప్రాంగణం ముందు బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు కోటి రూపాయలతో మాజీ చైర్మన్ స్వర్గీయ ఎరుకల కృష్ణ గౌడ్ నిర్మించిన నూతన దేవాలయాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ చరణ్ శర్మ గురూజీ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 6వ తేదీ ఉదయం 8 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు వేద స్వస్తి మంటపారాధన పూజలు లక్ష్మీ గణపతి హెూమము నవగ్రహ హెూమము మూలవిరాట్ కు జల దివాసం ప్రదోష పూజ నవ విధ హారతులు మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 7 వ తేదీ ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. 8వ తేదీ గణపతి పూజ, రుద్ర హెూమము ,మంటపదేవత పూజలు, 9వ తేదీ పోచమ్మ తల్లి యంత్ర ప్రతిష్ట, లక్ష్మీ తామర గింజలతో పోచమ్మ



మహాలక్ష్మి సంపుటి కరణ హెూమము, 10 వ తేదీ శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కర్మన్ ఘాట్ గ్రామ పెద్దలు చుట్టుప్రక్కల కాలనీల వాసులు పాల్గొన్నారు స్వర్గీయ ఎరుకల కృష్ణ గౌడ్ ఆశయ సాధన కోసం దేవాలయాన్ని నిర్మించినట్లు ఆయన కుమారుడు విశ్వనాథ్ గౌడ్ తెలిపారు.

# వృద్ధులలో దృష్టి లోపంతో ముడిపడి ఉన్న మేధా క్షీణత

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) లోని సామాజిక ఆరోగ్య నిపుణులు వారి అంతర్జాతీయ సహకారులతో కలిసి బిఎంజె ఓపెన్ యాక్సెస్ అనే శాస్త్రీయ పత్రికలో ప్రచురించిన ఒక కొత్త పేపర్ దృష్టి లోపం ఉన్న వృద్ధులలో మేధో సామర్థ్యాల వైకల్యం అధిక ప్రాబల్యాన్ని వెల్లడిస్తున్నది. వృద్ధులలో నలుగురిలో ఒకరు మేధో సామర్థ్యాల వైకల్యంతో జీవిస్తున్నారని పేపర్ కనుగొన్నది. నిజానికి దృష్టిలోపం లేనివారితో పోలిస్తే దృష్టిలోపం ఉన్నవారికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉండే అవకాశం 4 రేట్లు ఉన్నది. మరింత దృష్టిలోపంఉన్న వృద్ధులు మేధో సామర్థ్యాల వైకల్యానికి గురయ్యే అవకాశం ఉందని పేపర్ కనుగొంది. సమీప దృష్టి వైకల్యం (అంటే కళ్లద్దాలు లేకుండా ఫోన్ లేదా పుస్తకాలు చదవలేని స్థితి) కూడా మేధో సామర్థ్యాల వైకల్యంతో సంబంధం కలిగి ఉన్నది. ఇది ప్రతి నలుగురు వ్యక్తులలో ఒకరిని సమీప దృష్టి వైకల్యంతో ప్రభావితం చేస్తున్నది.

తేలిక పాటి దృష్టి లోపం ఉన్న వృద్ధులలో 30% కంటే తక్కువమందికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉండగా, దృష్టి వైకల్యం మరింత దిగజారుతున్న కొద్దీ ఈ శాతం క్రమంగా పెరుగుతుంది. అధ్యయనంలో అంధత్వం ఉన్నవారు 15 మంది ఉన్నారు. అందులో 60% కొలవగల మేధో సామర్థ్యాల క్షీణతను ప్రదర్శించారు. అదేవిధంగా, వయసుతో పాటు మానసిక క్షీణతకూడా పెరిగింది. మహిళలలో నిలకడగా మేధో సామర్థ్యాల వైకల్య ప్రాబల్యం అధికంగా ఉంటుంది. పురుషులకంటే మేధో సామర్థ్యాల వైకల్యం మహిళలకు 2 రేట్లు ఎక్కువగా ఉంటుందని ఈ అధ్యయనం కనుగొన్నది. మేధో సామర్థ్యాల వైకల్యం తీవ్రరూపాలు మతిభ్రమణానికి (డిమెన్షియా) దారితీస్తాయి.

భారతదేశ వృద్ధ జనాభాలో మతిభ్రమణం మరియు ఇతర రకాల మేధా క్షీణతను అరికట్టడంలో దృష్టిలోపాన్ని పరిష్కరించడం కీలకం కావచ్చని అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి. “ఫలితాలు దృష్టిలోపం మరియు మేధో సామర్థ్యాల లోపం మధ్య బలమైన సంబంధాన్ని ప్రదర్శిస్తున్నాయి. ఎక్కువమంది వృద్ధులు వృద్ధాశ్రమాలలో నివసిస్తుండగా, వారి జీవితాలను మెరుగుపరచడంలో మరియు వారి జీవన నాణ్యతను పరిరక్షించడంలో సహాయపడగల సాక్ష్య–ఆధారిత విధాన జోక్యాలు మనవద్ద చాలా తక్కువగా ఉన్నాయి. దృష్టి మరియు మేధో సామర్థ్యాల లోపానికి వారిని పరీక్షించడానికి ఈ పేపర్ ఒక సందర్భాన్ని నిర్మిస్తున్నది. మన పెద్దవారు వారి జీవిత సంధ్యా సమయంలో స్వతంత్రంగా జీవించడంలో మరియు సంతృప్తికరమైన జీవితాలను గడపడంలో ఒక కళ్ళద్దాల జత లేదా సురక్షితమైన శుక్ల శస్త్రచికిత్స ఎంతగానో సహాయపడగలదు,” అన్నారు డా శ్రీనివాస్ మర్మముల, సైంటిస్ట్ మరియు సామాజిక ఆరోగ్య పరిశోధకులు, ఎల్విపిఇఐ. వెల్కం ట్రస్ట్/డిబి ఇండియా అలయన్స్ ద్వారా నిధులు సమకూర్చబడిన, డా శ్రీనివాస్ మర్మముల నేతృత్వంలో చేయబడిన హైదరాబాద్ ఆక్యులర్ మోర్బిడిటీ ఇన్ ది ఎల్డర్లీ స్టడీ (హెూమ్స్) లో భాగంగా ప్రచురించబడిన 16 పేపర్లలో ఈ పేపర్ ఒక భాగం. హైదరాబాదులోని వృద్ధాశ్రమాలలో నివసిస్తున్న 1,500 మందికి పైగా వృద్ధులు (60 ఏళ్లు మరియు ఆ పైబడిన వయస్సు వారు) పాల్గొన్నారు. ఆ సముదాయంలోని 965 మంది ఈ పేపరులో చేర్చబడ్డారు. వారిలో 60% కు కొద్దిగా ఎక్కువ మంది స్త్రీలు. పాల్గొన్నవారిలో దాదాపు 27% మందికి మేధో సామర్థ్యాల వైకల్యం ఉన్నది. అధ్యయనంలో సహ–రచయితలు డా సువర్ణ అల్లాడి, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ (నిమ్హాన్స్), బెంగళూరుబీ యూఎస్ఎ నుంచి డా డేవిడ్ బ్లూమ్, హార్వర్డ్ యూనివర్సిటీబీ డా డేవిడ్ ఫ్రీడ్మాన్, హార్వర్డ్ మెడికల్ స్కూల్బీ మరియు డా జొషువా ఎర్లిచ్, యూనివర్సిటీ ఆఫ్ మిచిగన్. సంపాదకుని వివరణ హెూమ్స్: హైదరాబాద్ ఆక్యులర్ మోర్బిడిటీ ఇన్ ది ఎల్డర్లీ స్టడీ భారతదేశంలోని వృద్ధాశ్రమాలలో ఉంటున్న వృద్ధులలో చేయబడిన అత్యంత సమగ్ర నేత్ర ఆరోగ్య అధ్యయనాలలో ఒకటి. 41కి పైగా వృద్ధాశ్రమాలలో ఉన్న 1,515 మందికూడా ఇందులో పాల్గొన్నారు. అధ్యయన నమూనా పరిమాణం చాలా పెద్దది. దృష్టి తీక్షణతతో కూడిన సమగ్ర కంటి పరీక్ష మరియు జ్ఞానాన్ని అంచనా వేయడానికి ఒక ప్రామాణిక ప్రశ్నావళి ఉపయోగం ఈ అధ్యయనానికి ప్రధానమైనవి. పేపరును ఇక్కడ చదవండి: ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ: 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి %–% వైద్య సేవలుబీ విద్యబీ పరిశోధనబీ దృష్టి పునరావాసంబీ గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యంబీ నేత్రనిధిబీ అనుకూల వాదన మరియు విధాన ప్రణాళికబీ సామర్థ్య నిర్మాణంబీ ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 308 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాల నుంచి నగరం వరకు సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు–శ్రేణుల ‘నేత్ర ఆరోగ్య పిరమిడ్’ నమూనా ఉన్నతమైన నాణ్యత గల మరియు సమగ్రమైన %–% నివారణ, చికిత్స మరియు పునరావాసం %–% నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవ చేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధం లేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

## ఎమ్మెల్యే గాంధీని మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్విన్ కాలనీ వెస్ట్ సాయి నగర్ కాలనీ వాసులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని నివాసంలో ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెస్ట్ సాయి నగర్ కాలనీ వాసులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ని మరింత బలోపేతం చేసి తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాసటగా నిలవలన్నదే తన లక్ష్యం అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యంగా భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయం అని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వారి సూచనల మెరకు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ సాయి నగర్ కాలనీ వాసులు శివరాజు గౌడ్, రాజేష్ చంద్ర , ప్రభాకర్, శ్రీధర్ రావు, సంతోష్ ,ప్రవీణ్, మహేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ, అభివృద్ధికి సమావేశం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ ఆధ్వర్యంలో డి ఎస్ ఎస్ భవన్ హైదరాబాద్ నందు అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ మరియు అభివృద్ధి కై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ , కే. అలోక్ కుమార్ (సీఈవో) పాల్గొని ఎంబీసీ కులాల స్థితి గతులు తెలుసుకొని వారి యొక్క డిమాండ్స్ మరియు వారి జీవన శైలిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికీ సరైన న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర్ల ఆత్మగౌరవ భవన సముదాయ ట్రస్ట్–తెలంగాణ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు , వైస్–చైర్మన్ ఎత్తరి అంతయ్య , మరియు ఎంబీసీ కులాల నాయకులు .నరేందర్ (వంశీరాజ్), జిడ్డి కనకయ్య (గంగిరెద్దుల), సింగజోగి శ్రీనివాస్ (మందుల),(వీరభద్రీయ కుల సంఘం)రాష్ట అధ్యక్షుడులు మహంకాళి భుపతి కుమార్, ఓరుగంట రమేష్ (మందుల), సాయిబాబా (బుడబుక్కల), రాములు (దొమ్మర), శ్రీనివాస్(మొండిబండ), సిహెచ్. పాండు (వంశీరాజ్), యువరాజ్ (వంశీరాజ్), కోట అనిత (పెద్దమ్మల), కే.వీరాస్వామి (వీరభద్రీయ విరముష్టి) కెంద్ర సంఘం అధ్యక్షులు, శ్రీనివాస్ (రెడ్డిక), అజయ్ (కసికపూడి), రవీందర్ (సిద్దుల), వెంకటయ్య (అనాధల) తదితరులు పాల్గొన్నారు.

## ఇంధన భద్రతతో పాటు అధిక, సమర్థవంతమైన ఆర్థిక వృద్ధిని మెరుగుపరిచే బడ్జెట్

**- ఎనర్జీ బిజినెస్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ డైరెక్టర్, వర్ట్సిలా ఇండియా వెంకటేష్.ఆర్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇటీవలి బడ్జెట్ ప్రకటన పట్ల వార్ట్సిలాలో వార్ట్సిలా మేనేజింగ్ డైరెక్టర్ డైరెక్టర్ ఎనర్జీ ఇండియా బిజినెస్ వెంకటేష్.ఆర్ భారతదేశం ఈ ప్రకటనలు ఇంధన, విద్యుత్ రంగానికి ఏమి సూచిస్తాయనే దానిపై తన దృక్పథాన్ని వివరించారు. కేంద్ర బడ్జెట్ 2024, లభ్యత, అందుబాటు, స్థోమత పరంగా ఇంధన భద్రతతో పాటు అధిక , మరింత వనరుల–సమర్థవంతమైన ఆర్థిక వృద్ధిని కొనసాగించడానికి ప్రభుత్వం యొక్క వ్యూహం వైపు ఆశాజనక రోడ్ మ్యాప్ ను అందిస్తుంది. స్వచ్ఛమైన, సుస్థిర ఇంధన వనరులకు ప్రాధాన్యం ఇవ్వడం అభినందనీయం. ఈ బడ్జెట్ తో పునరుత్పాదక ఇంధన అనుసంధానానికి పెద్దపీట వేసే మార్గాన్ని ప్రభుత్వం నిర్దేశించింది. బాలాకు తగిన ఇంధన పరివర్తన మార్గాలపై ఒక విధాన పత్రాన్ని కూడా తీసుకురానుంది. ఈ కార్యక్రమాలు సుస్థిర ఇంధన భవిష్యత్తుపై మా దార్శనికతకు అనుగుణంగా ఉంటాయి , సృజనాత్మకత , సహకారానికి పుష్కలమైన అవకాశాలను అందిస్తాయి. పరిశుభ్రమైన మరియు స్థితిస్థాపక శక్తి ల్యాండ్ స్కేప్ వైపు భారతదేశ ప్రయాణానికి మద్దతు ఇవ్వడానికి ఫ్లెక్సిబుల్ పవర్ సొల్యూషన్స్ లో మా నైపుణ్యాన్ని అందించడానికి మేము ఎదురు చూస్తున్నాము.

# హిమాయత్ నగర్‌లో ముమ్మరంగా సాగుతున్న బోనాల ఏర్పాట్లు

- అధికారులను పరిగెత్తిస్తున్న కార్పొరేటర్
- సమన్వయంతో అధికారులు గుడిల వద్ద ఏర్పాట్లు పూర్తి చేయాలి
- భక్తుల ఆనందం కోసం అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య అవగాహన ఉండాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్ డివిజన్లో బోనాల వేడుకలకు ఏర్పాట్లను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి గౌడ్ ముమ్మరంగా చేయిస్తున్నారు. సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ జలమండలి ,జిహెచ్ఎంసి ,సేవరేజ్ అధికారులతో కార్పొరేటర్ సూచన మేరకు దగ్గరుండి పనులను యుద్ధప్రాతిపదికన చేయిస్తున్నారు. డివిజన్లోని అన్ని గుడుల వద్ద వీధి దీపాలు , ట్రీస్ కటింగ్, రోడ్లపై ఏర్పడిన గుంతలను పుచ్చడం, గుడులకు రంగులను వేయించడం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. చంద్ర నగర్ ,నారాయణగూడ, ఆదర్శ బస్తీ ,రాజ్ మహల్లా, నజీర్బాగ్ బస్తీల్లోని ఆలయాల సమీపంలో ఏర్పాట్లను ముమ్మరంగా చేయిస్తున్నారు. విఠల్ వాడి చౌరస్తాలోని నారాయణ కాలేజ్ సమీపంలో రోడ్డుపై ఉన్న మ్యాన్ హోల్ పై నూతన మూతను ఏర్పాటు చేయించి ప్రమాదాన్ని నివారించారు. భక్తులకు ఆలయాల సమీపంలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా దగ్గరుండి తన అనుభవంతో ఏర్పాట్లను సమీక్షించారు. బోనమెత్తిన మహిళల పాదాలు గాయాలకు , ప్రమాదాలకు గురికాకుండా రోడ్లను సుందరంగా తీర్చి దిద్దారు. ఆలయాల వద్ద మంచినీరు, డ్రైనేజ్ కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేయించారు. భక్తులు క్రమశిక్షణతో అమ్మవార్లను దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేయించారు. లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా బోనాలు విజయవంతంగా ముగిసేందుకు అధికారులను కలిసి ఏర్పాట్లను వివరించారు. మతసామరస్యానికి ప్రతీకగా బోనాల వేడుకలు జరగాలని దీనికోసం అధికారులను సమన్వయంతో నడుచుకోవాలని రామన్ గౌడ్ సూచించారు. ఏడాదికి ఒక్క మారు జరిగే ఈ బోనాల వేడుకలను డివిజన్ ప్రజలు అత్యంత సంబరంగా , వైభవంగా జరుపుకునేందుకు తామంత అహర్నిశలు శ్రమిస్తున్నట్లు మీడియా ప్రతినిధులకు ఆయన తెలిపారు.

# చిలకలగూడా దత్తార్ కాంపౌండ్‌లో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన సర్కిల్ 29 పరిధిలో నిర్మాణాన్ని బుధవారం రోజున పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీం తో కలిసి అక్రమ నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పి.ఆర్.నెం.11-1-279 దత్తార్ కాంపౌండ్ లోని పరిమితులు మించి నిర్మిస్తున్న ఒక నిర్మాణాన్ని కూల్చివేశామని టౌన్ ప్లానింగ్ అధికారి ఎసిపి, రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్, టి.సి.పి. సరితా సేన్, వార్డ్ టౌన్ ప్లానర్ ప్రకాష్, మౌనిక, చైన్ మెన్‌లు ంజనేయులు, నాగయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్ట రమేష్ గౌడ్‌కు నివాళులర్పించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ

## పుట్ట వినయ్ కుటుంబ సభ్యులకు పరామర్శ





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : గుండెపోటు తో ఇటీవల మృఎతిచెందిన లింగంపల్లికి చెందిన వుట్ట రమేష్ గౌడ్ క టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు బుధవారం నివాళులర్పించారు. శేరిలింగంపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వుట్ట వినయ్ కుమార్ గౌడ్ తండ్రి వుట్ట రమేష్ గౌడ్ ఈ నెల 14వ తేదీన గుండెపోటు తో మృఎతిచెందిన విషయం తెలిసిందే. శోకసంద్రంలో ఉన్న వినయ్ కుమార్ కుటుంబ సభ్యులను బుధవారం అల్లం నారాయణ, ఆస్కాని మారుతి సాగర్ లు టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లతో కలిసి పరామర్శించారు. లింగంపల్లిలోని వినయ్ కుమార్ నివాసంలో రమేష్ గౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ వినయ్ కుమార్ తండ్రి రమేష్ గౌడ్ ఆకస్మిక మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నిలోఫర్ ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్‌గా ఎన్.రవికుమార్ పదవీ బాధ్యతల స్వీకరణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రెడ్‌హిల్స్‌లోని ప్రభుత్వ నిలోఫర్ ఆసుపత్రి ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్‌గా డా. ఎన్.రవికుమార్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి చెందిన ఆర్.ఎం.ఓ. లు,ప్రొఫెసర్లు, డాక్టర్లు,నర్సింగ్ యూనియన్ నేతలు ప్రత్యేకంగా ఆయననుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తాత్కలిక సూపరింటెండెంట్ డా. రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తనమీద ఉంచిన నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా తనకు అప్పగించిన ఆసుపత్రి ఇన్‌ఛార్జీ సూపరింటెండెంట్ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తానని ఆయన చెప్పారు.

# వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్ శశాంక్

- వైద్య సేవలు అడిగి తెలుసుకున్న కలెక్టర్
- నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ బుధవారం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించి వసతి ఏర్పాట్లను తెలుసుకున్నారు. ప్రసూతి వార్డులో రోగులను పలకరించ వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని శస్త చికిత్స వార్డు, జనరల్ వార్డు, డయాలసిస్ వార్డు, ఐసోలేషన్ వార్డులను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని సూపరింటెండెంట్ కార్యాలయంలో వైద్యులు, సిబ్బందిచే ఆసుపత్రి పని తీరు వసతుల విషయంలో సమీక్షించారు. దేవుళ్లతో సమానమైన వైద్యులను నమ్మి ఆసుపత్రికి వస్తున్న రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి సూచించారు కలెక్టర్. ఆసుపత్రి ప్రాంగణంలో తీవ్ర ఇబ్బందిగా ఉన్న పార్కింగ్ సమస్య పరిష్కారానికి, మంచి నీటి వసతి ఏర్పాట్ల విషయంపై వైద్యులతో చర్చించారు. కార్యక్రమంలో డి.ఎమ్.హెచ్.ఓ వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

# కేటీఆర్ జన్మదిన సందర్భంగా రక్తదానం

## బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన సందర్భంగా బుధవారం బంజారాహిల్స్ లోని తెలంగాణ భవన్ (బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం)లో బీఆర్ఎస్ పార్టీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని రక్తదానం చేసి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగికి రక్తదానం చేయడంతో ఒకరి జీవితాన్ని కాపాడిన వారు అవుతామని పేర్కొన్నారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని చేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పల్లె రవి కుమార్ గౌడ్, ఆంజనేయ గౌడ్, స్వామి యాదవ్, తుంగ బాలు, రాకేష్ రావు, దుండిగల్ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, భారత్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రాఘవేందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# నవశకానికి నాంది పలికిన నాయకుడు కేటీఆర్ : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : నవశకానికి నాంది పలికిన నాయకుడు కేటీఆర్ అని, కేసీఆర్ వారసునిగా ఆయన ఆలోచనలను సమర్ధవంతంగా ఆచరణలో పెట్టగల దీశాలి అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కొని యాడారు. బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్థానిక నేతలతో కలిసి శంభీపూర్ కార్యాలయంలో మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతు మంత్రి కేటీఆర్ నిండు, నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్ లో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాక్షించారు. మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా జిల్లా పరిధిలోని నాయ కులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని పిలువునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జీతయ్య, ప్రదీప్, సుధాకర్ రెడ్డి, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణను విస్మరించిన బిజెపికి బుద్ధి చెప్పాలి

**- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ దిక్కులేని, వివక్షపూరిత ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ మండిపడ్డారు. తెలంగాణ, ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలతోపాటు అన్ని బీజేపీయేతర పాలిత రాష్ట్రాల ప్రజలను నిరాశపరిచి తీవ్ర అన్యాయానికి గురి చేసిందని తెలిపారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయం నుండి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని రక్షించే ప్రయత్నంగా ఉందని, నరేంద్ర మోదీ ప్రధానిగా కొనసాగాలంటే ఆంధ్రప్రదేశ్, బీహార్ ల మద్దతు అవసరం అని, కేవలం ఆ రెండు రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయించడంతోపాటు బీజేపీ పాలిత రాష్ట్రాలకు కూడా అత్యధిక నిధులు కేటాయించి, 'ఇండియా' కూటమి రాష్ట్రాలను పూర్తిగా విస్మరించిందని డాక్టర్ దిడ్డి సుధాకర్ దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వాన్ని కూల్చకుండా ఉండడానికి బిజెపి తన సంకీర్ణ భాగస్వాములకు లంచం ఇవ్వడానికి ఈ బడ్జెట్ రూపొందించినట్లుగా ఉందని తెలిపారు. కార్పొరేట్ సంస్థలకు పన్ను రాయితీ కల్పిస్తూనే బడ్జెట్ రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులను విస్మరించిందని అయన ఆరోపించారు. రైతులకు కనీస మద్దతు ధర హామీ ఇవ్వడం, 'అగ్నివీర్' పథకానికి ముగింపు పలకడం, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించడం మరియు గ్యాస్, పెట్రోల్ మరియు డీజిల్‌తో సహా అన్ని నిత్యావసర వస్తువులపై పన్ను మినహాయింపులు ఈ బడ్జెట్ లో ఎక్కడఉన్నాయని అయన ప్రశ్నించారు. పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి భారీ ఆదాయాన్ని అందిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయింపులలో "పెద్ద సున్నా" అందించడం తెలంగాణ ప్రజలను తీవ్రంగా అవమానపరచడమే అని అన్నారు. పేద వ్యతిరేక, ప్రజా వ్యతిరేక మరియు రాజకీయ పక్షపాత బడ్జెట్ ను ఆమ్ ఆద్మీ పార్టీ పూర్తిగా వ్యతరేకిస్తుందని, 'ఇండియా' కూటమి పాలిత రాష్ట్రాలకు న్యాయం జరిగేవరకు దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్మిస్తామని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.

# రజక వృత్తిదారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకరండి

**- సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కు రజక వృత్తిదారుల సమాఖ్య వినతి**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కరం కోసం,ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు కు రజక వృత్తిదారుల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ, వృత్తి సంఘాల రాష్ట్ర బాధ్యులు బొమ్మగాని ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర పార్టీ బాధ్యులు కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాల మల్లేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డీజీ సాయిలు గౌడ్, రాష్ట్ర నాయకులు గోరుగాంటి కృష్ణ, చంద్రమోహన్ గౌడ్ తదితరులు బుధవారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో కలసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో ఉన్న దోబీ ఘాట్ లలో విద్యుత్, నీరు, షెల్టర్ లు వంటి వసతులు లేక రజకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్ర వాషెర్మాన్ సొసైటీస్ ఫెడరేషన్ కు పాలక వర్గం నియమించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావాలని సాంబశివరావును వారు కోరారు.

## వివేకానంద నగర్ డివిజన్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీలోనీ త్రిమూర్తుల (మూడు బొమ్మలు) బొమ్మల దగ్గర యువ నాయకులు జోగు కిరణ్ గారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, భద్రయ్య, ఆంజనేయులు, బాబు, మాధవి రెడ్డి, రమణారెడ్డి, మధు, ప్రవీణ్, వెంకట్రావు, శివరామకృష్ణ, శ్రీధర్, జి. ఎన్ రెడ్డి, యాదగిరి, వాసు, ఈశ్వర్, కుమార్, హరి, రవీందర్, జగదీష్ గౌడ్, సంతోష్, శ్రీరామ్, రాములు, జయంత్, హరీష్, వినయ్, యాకన్న, నవీన్, హరి, సాయి, బద్రి, పాల్గొన్నారు.

## గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావును కలిసిన దండు కిరణ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు ను యువ నాయకులు దండు కిరణ్ కాంగ్రెస్ పార్టీ లో చేరిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సమిష్టిగా పని చెయ్యాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అందరికి అందే విదంగా కృషి చెయ్యాలని అన్నారు. అనంతరం దండు కిరణ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ లీడర్ అరపుల మహేందర్, సురేష్, మని, నవీన్, టింకు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బడ్జెట్‌తో అభివృద్ధి పరుగు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశ ప్రజలందరూ ఆమోదించే బడ్జెట్ ఇది అని, అభివృద్ధి పరిగెత్తనున్నదని భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. బర్కత్ పుర చమాన్ వద్ద నరేంద్రమోదీ చిత్రపటానికి బిజెపి నేతలంతా పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ... దేశాన్ని అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెయ్యడమే లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, సూర్యప్రకాష్, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, నంద కుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరో బోనంకు గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబ మహంకాళి అమ్మవారి దేవాలయం



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్: గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి ఆరో బోనం గురువారంను పురస్కరించు కుని, ఆలయ ప్రాంగణాన్ని దేదీవ్యంగా, అందంగా తీర్చిదిద్ది,భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని ఆలయ కార్య నిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల,ఉత్సవ కమిటీ తాత్కలిక చైర్మన్ కాంతం అర్వింద్ మహేష్ కుమార్‌లు తెలిపారు.

# 'నృత్యమాల నాట్యకళ'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : నృత్యమాల నాట్యకళ వెల్ఫేర్ సొసైటీ,సిరి ఆర్ట్స్ అకాడమీ -ఎం.వీరేశ్‌యాదవ్, డా.ఎం. ఏకవీర ఆధ్వర్యంలో 'తెలంగాణ బోనాల సంబరాలు' రవీంద్రభారతిలో నిర్వహించారు. 20మంది నృత్యగురువులను సత్కరించారు. ఈ నృత్యగురువుల శిష్యబృందం ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా అలరించాయి.డా.వనజాఉదయ్, దైవజ్ఞశర్మ, ఘంటసాల పవన్‌కుమార్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు.

## 28న శ్రీ దుర్గా పోచమ్మ అమ్మ వారి బోనాల ఉత్సవం

**శ్రీ దుర్గా పోచమ్మ దేవాలయం చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్**

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన బోనాల ఉత్సవాలలో భాగంగా ఈనెల 28వ తేదీ ఆదివారం బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ దుర్గా పోచమ్మ గుడి చౌరస్తాలో నెలకొన్న శ్రీ దుర్గా పోచమ్మ అమ్మ వారి బోనాల ఉత్సవాలు ఈనెల 28వతేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవంలో భాగంగా ఉదయం 5 గంటలకు అభిషేకం, మధ్యాహ్నం మహా నైవేద్యం, మహ మంగళహారతి, తీర్ధ ప్రసాద వితరణ, సాయంత్రం బోనాల ఉత్సవం కార్యక్రమం ఉంటుందని, ఉత్సవకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారి కృపకుప పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ ముద్దగౌని శేఖర్‌గౌడ్, అధ్యక్షులు ముద్దగౌని జ్ఞానేశ్వర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కారింగి ప్రభాకర్‌రెడ్డిలు తెలిపారు. బోనాల ఉత్సవాన్ని పురస్కరించుకొని మధ్యాహ్నం 3 గంటలకు సాహెబ్‌నగర్‌లోని ముద్దగౌని శేఖర్‌గౌడ్ నివాసం నుండి పలహార బండి ఊరేగింపు కార్యక్రమం అంగ రంగ వైభవంగా సాగుతుందని ఉత్సవ కార్యక్రమాన్ని భక్తులు, కాలనీల వాసులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## దివంగత నాగులూరి నరసింహ 47వ వర్ధంతి





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సంఘ సేవకుడు, స్వర్గీయ నాగులూరి నరసింహ 47వ వర్ధంతి సందర్భంగా చిలకలగూడాలోని నాగులూరి నర్సింహా జీహెచ్ఎంసి మైదానంలో నాగులూరి నర్సింహా విగ్రహానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాగులూరి సాయిబాబా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీతాఫలమండి కార్పొరేటర్ సామల హేమ, కాంగ్రెస్ నాయకుడు జలేందర్ రెడ్డి, కుమార్, బీఆర్ఎస్ నాయకుడు కుమార్, జాషువ, శ్రీనివాస్ గౌడ్, అనిల్ కుమార్, కరాటే రాజ శేఖర్,పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ నిరాశ క్షల్పించింది : లోక్ దల్. పీవీ రాజేశ్వర్ రావు

సైఫా బాద్/మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఎలాంటి ప్రజా ఉపయోగం లేకందా, కార్పొరేట్, ప్రైవేట్ శక్తులకు మేలు చేసలా ఉన్నదని భారత జాతీయ లోక్ దళ్, జాతీయ, కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు తప్పు పట్టారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ గత 10సంవత్సరాలనుండి మోడీ నెత్రుత్వం లోని కేంద్ర ప్రభుత్వం అనేక కల్ల బొల్లి వాగ్దానాలు ఇస్తూనే ఉండని sc, st, bc,ల రుణాలు లేవని. వారి పురోగతి ఎమీ లేదని విద్యార్థుల సంక్షేమం ఊసే లేదని, లాభల్లో ఉన్న ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ శక్తులకు అమ్ముకుంటున్న మోడీ దేశాన్ని ఎం కాపాడగలుగు తారని పుల్లూరు ప్రశ్నించారు.

# మహిళా శక్తి పథకం కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

## • అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి • జిహెచ్ఎంసిలో అమలుకు ప్రత్యేక దృష్టి సారించాలి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): మహిళా శక్తి పథకం ద్వారా వచ్చే ఐదు సంవత్సరాలలో మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలోని పన్వర్ హాల్లో యూసీడి ప్రాజెక్ట్ ఆఫీసర్లు, టిఎల్ఎఫ్ లీడర్లతో సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో యుసిడి జాయింట్ కమిషనర్, పరిశ్రమల శాఖ జెడి, ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ అధికారులు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఎల్ డీఎంలు, మెప్మా స్టేట్ మిషన్ నోడల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుసిడి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ... జి హెచ్ ఎం సి కమిషనర్ ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి పథకం కింద క్యాంటీన్స్, క్యాటరింగ్ యూనిట్స్, తెలంగాణా పిండి వంటలు, బొటిక్స్, పిండి గిర్ని, డిటిపి జిరాక్స్ సెంటర్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ యూనిట్స్ తదితరాలు ఏర్పాటు చేసుకునేలా ఎస్ హెచ్ జి మహిళలకు అవగాహన కల్పించి పథకం అమలు చేయడంలో ఆయా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. టి ఎల్ ఎఫ్, ఎస్ ఎల్ ఎఫ్ సమావేశాలను రెండు రోజులలోగా పూర్తి చేసి ఎస్ హెచ్ జి మహిళలకు సమగ్రంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిహెచ్ఎంసి పరిధిలో నడిచే గ్రూప్ ఎంటర్ప్రైజెస్ ను గుర్తించి ఆయా యూనిట్ల ఏర్పాటుకు చొరవ చూపాలన్నారు. మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేటర్లు ప్రసన్న కుమార్, పద్మ లు మహిళా శక్తి పథకం గురించి, పథకం అమలుకు చేపట్టాల్సిన చర్యలు, జిహెచ్ఎంసి కి కేటాఇంచిన లక్ష్యం,ఆయా యూనిట్లకు అందిస్తున్న రుణాలు, సబ్సిడీ, తదితరాలపై వివరించారు. మేజర్ గ్రూప్ ఎంటర్ప్రైజెస్ గా క్యాంటీన్స్, ఫుడ్ ట్రాక్స్, కోల్డ్ స్టోరేజ్ ,క్యాటరింగ్ సర్వీసెస్, మీసేవ సెంటర్స్, కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ తదితరాలను ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మేజర్ ఇండివిడ్యుల్ ఎంటర్ప్రైజెస్ కింద తెలంగాణ పిండి వంటలు, పచ్చళ్ళు- పొడులు, పాల ఉత్పత్తులు, హ్యాండ్ మేడ్ క్రాఫ్ట్స్, గిఫ్ట్ ఆర్టికల్ షాప్స్, కిరాణా దుకాణాలు, నర్సరీలు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. టి ఎల్ ఎఫ్ లు, ఎస్ ఎల్ ఎఫ్ లు ఎస్ హెచ్ జి మహిళలకు సమగ్రంగా అవగాహన కల్పించి, యూనిట్లు ఏర్పాటు చేసుకునేలా చైతన్య పరచాలన్నారు. గృహ సేవకి (గిన్నెలను శుభ్రపరచడం, బట్టలుతుకడం, ఇల్లు తుడవడానికి, వంట చేయడం, పెద్దవాళ్ల , చిన్న పిల్లల బాగోగులు చూసుకోవడం లాంటి పనులకు) కోసం నెలవారీగా, పార్ట్ టైం, ఫుల్ టైం కొరకు ఎస్ హెచ్ జి మహిళలను గుర్తించాలని టౌన్ లెవెల్ ఫెడరేషన్ లీడర్లకు సూచించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకం (పి ఎం ఎఫ్ ఎం ఈ) కింద వ్యక్తిగత మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ నెలకొల్పుటకు అందిస్తున్న రుణం, రాయితీ, ఆహార తయారీ రంగంలో ఉన్న ఎస్ హెచ్ జి సభ్యులకు అందిస్తున్న మూలధనం, ఉపకరణాల కొనుగోలుకు అందించే రుణం,నిబంధనల గురించి రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రతినిధి శ్రీరామ్ వివరించారు. జిహెచ్ఎంసి పరిధిలో ఏ ఏ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయవచ్చో గుర్తించాలని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన ముందస్తు ప్రక్రియను వివరించారు.గ్రామోదయ వికాస్ యోజన(GVY) పథకం, ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం (PMEGP), పీఎం విశ్వకర్మ స్కీం, సేవా రంగం, ఉత్పత్తి రంగం తదితరాల గురించి కె వి ఐ సి జిల్లా నోడల్ అధికారి రాజేష్ కుమార్ వివరించారు. స్థానిక ఏరియాలలో ఉన్న డిమాండ్ మేరకు ఆయా యూనిట్ల ఏర్పాటుకు ప్లాన్ చేసుకోవాలని సూచించారు. వీధి వ్యాపారులకు చేయూత పథకం గురించి మెప్మా స్టేట్ మిషన్ కోఆర్డినేట్ అధికారి చైతన్య వివరించారు. పండ్లు, కూరగాయలు, పూల మార్కెట్లను గుర్తించి అక్కడ కోల్డ్ స్టోరేజ్ రూములను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుసిడి ప్రాజెక్ట్ జాయింట్ కమిషనర్ వెంకటరెడ్డి, పి డి సౌజన్య రంగా రెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కజి గిరి. జిల్లాల లీడ్ బ్యాంక్ అధికారులు టౌన్, స్లామ్ లెవెల్ స్థాయి మహిళ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన గురుదేవులు పూజ్య చారీజీ మహారాజ్ 97వ జన్మదిన ఉత్సవాలు



హైదరాబాద్,మేజర్ న్యూస్: హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఈరోజు కన్హా శాంతి వనంలో హార్ట్ఫుల్నెస్ ధ్యాన సాధన యొక్క మార్గదర్శక గురువులలో ఒకరైన చారీజీ (శ్రీ పార్థసారథి రాజగోపాలాచారి) జన్మదిన ఉత్సవాలను ఆనందంగా జరుపుకుంది. ఆధ్యాత్మిక పరిణామానికి, ప్రపంచమంతా వ్యాప్తి చెందిన హార్ట్ఫుల్నెస్ ఉద్యమానికి చారీజీ చేసిన అపారమైన కృషిని ఈ కార్యక్రమం స్మరించుకుంది. ప్రపంచం నలుమూలల నుండి హార్ట్ఫుల్నెస్ సాధకులు, హార్ట్ఫుల్నెస్ శిక్షకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని భారత మాజీ రాష్ట్రపతి శ్రీ రామ్ నాథ్ కోవింద్ జీ ప్రారంభించారు. తన ప్రసంగంలో, ఆయన చారీజీతో తనకున్న అనుభవాలను, ఆధ్యాత్మిక సాధనల ఆధారంగా ఆయన గ్రహించిన కొన్ని వ్యక్తిగత అంతర్దృష్టులను పంచుకున్నారు. ఆయన చారీజీలోని కొన్ని గంభీరమైన లక్షణాలను, గురువు (ఆధ్యాత్మిక గురువు), శిష్యుల (శిష్యుడు) మధ్య ఉన్న సంబంధాల గురించి కూడా తెలియజేశారు. గురువుకు విధేయతగా ఉండటం, ఆధ్యాత్మిక మార్గదర్శకత్వానికి, గురు సంకల్పానికి లోబడి ఉండటం, ముఖ్యంగా చారీజీలో మూర్తీభవించిన క్షమాగుణం యొక్క అందమైన దృష్టిని అలవరచుకోవడం అనే మూడు గుణాలను చారీజీ నుండి ఆయన ఎలా నేర్చుకున్నారో వివరించారు. ఆధ్యాత్మిక సాధనలో క్రమబద్ధంగా మరియు శ్రద్ధగా ఉండటం అంటే క్రమం తప్పకుండా ధ్యానం చేయడం ఎంత ప్రాముఖ్యమో, ఆయన నొక్కి వక్కాణించారు. కన్హా శాంతి వనం యొక్క ధ్యాన మందిరంలో వేలాది మంది పాల్గొన్నారు, వారందరూ లోతైన ఆధ్యాత్మిక అనుబంధాన్ని, అంతర్గత శాంతి వాతావరణాన్ని సృష్టించారు. ఇంగ్లీషు, హిందీ, తెలుగులో చారీజీ రచించిన కొన్ని పుస్తకాలను మాజీ రాష్ట్రపతి కోవింద్ జీ, దాజీ ఇద్దరూ కలిసి తిరిగి విడుదల చేశారు. పూజ్య దాజీ రచించిన ఫ్రమ్ దాజీ విత్ లవ్ అనే పుస్తకాన్ని తిరిగి విడుదల చేయడంపై ఒక ప్రత్యేక ప్రకటన చేయడం జరిగింది. దాజీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, అన్వేషకులకు, కొన్ని సంవత్సరాలుగా వారి నుండి వచ్చిన లేఖలకు ప్రతిస్పందనగా వ్రాసిన లేఖలు, ఈ పుస్తకంలో ఉన్నాయి. ఇది ఒక ఆధ్యాత్మిక రత్నాల నిధి. ప్రతి లేఖ, అంతర్గత ప్రయాణానికి భిన్నమైన అంతర్దృష్టిని అందిస్తుంది. దాజీ తన మాస్టర్స్ నుండి పొందిన జ్ఞానాన్ని, ఈ అద్భుతమైన ప్రయాణంలో తనకు అందించిన అనుభవాలను కూడా ఇందులో పంచుకున్నారు. ఆనందం, లక్ష్యం, సమగ్రత, పరిణామంతో కూడిన జీవితాన్ని గడపడానికి పాఠకులను ప్రేరేపించడానికి ఈ లేఖలు ఉపయోగపడతాయి. దాజీ రచించిన అత్యధికంగా అమ్ముడైన తాజా పుస్తకం 'ది స్పిరిచ్యువల్ అనాటమీ', అంతకుముందు ఆయన రాసిన 'ది హార్ట్ఫుల్ వే' అనే మరో పుస్తకంతో సహా కొన్ని ఆడియో పుస్తకాలను ఈ రోజు విడుదల చేశారు. జీవితంలో రాణించడానికి, హృదయం యొక్క ప్రామాణికమైన జ్ఞానం ద్వారా మార్గనిర్దేశం చేసే 14 లోతైన వ్యక్తిగత ఉదంతాల శ్రేణిని కూడా విడుదల చేశారు. రోజంతా, హార్ట్ ఫుల్ నెస్ అభ్యాసీలు నిశ్శబ్ద మననం, ధ్యానంలో నిమగ్నమై ఉన్నారు. కన్హా శాంతి వనం యొక్క నిర్మలమైన పరిసరాలు, దాని పచ్చదనం, శాంతియుత పర్యావరణం, ఆత్మపరిశీలన, పునరుజ్జీవనానికి సరైన వాతావరణాన్ని కల్పించాయి.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : కౌన్సిలర్ వనిత బుచ్చిరెడ్డి

దుందిగల్ మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, జీవకోటి ఆరోగ్యంగా ఉండడానికి మొక్కలు ఎంతో దోహద పడతాయని కౌన్సిలర్ వనిత బుచ్చి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం దుందిగల్ మున్సిపాలిటీ పరిదిలోని బౌరంపేట ఇందిరమ్మ కాలనీ, 19వార్డ్ లో కౌన్సిలర్ వనిత బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాల్గొని ప్రతివక్కరు వారి ఇంటి పరిసరాలలో చెట్టు నాది వాటిని పరిరక్షించాలని తెలిపారు. అలాగే మన చుట్టూ ఉన్న పరిసర ప్రాంతంలో మొక్కలు నాటడంతో పాటు పరిశుభ్రత పాటించాలని మున్సిపాలిటీ సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# రచయిత బాలగంగాధరయ్యకు సన్మానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ ః కవి, నవల రచయిత బాలగంగాధరయ్యకు ఘనసన్మానం జరిగింది. ఠాగూర్ గ్రంథాలయం (విజయవాడ) లో తంగిరాల కృష్ణ ప్రసాద్ 25వ వర్ధంతి వేడుకల్లో ఈ వేడుక జరిగింది. కవిత్వం, కథ, నవల ప్రక్రియల్లో బహువిధ రచనా వైవిధ్యాన్ని సాహిత్యంలో బాలగంగాధరయ్య ప్రతిభాగా చూపుతున్నారు. మాజీ మంత్రి శోభనాదీశ్వరరావు చే బాలగంగాధరయ్యకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలగంగాధరయ్యరచించిన నాటకాత్రయం -పుస్తకావిష్కరణ జరిగింది. చలపాక ప్రకాశ్.పొత్తూరు సుబ్బారావులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈమేరకు బాలగంగాధరయ్య ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

# దేవరంపల్లి గ్రామంలోగల సర్వే నెం.149లోగల 8.16ఏకరాల స్థలానికి పట్టా పాస్ బుక్కులు జారీచేసి ఆదుకోండి-బాధితులు



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ః వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలం దేవరంపల్లి గ్రామంలో సర్వే నెం. 149లోగల 8.16 ఏకరాల వ్యవసాయ భూమికి సంబంధించిన పట్టా పాస్ బుక్కులు మంజూరుచేసి,తమకు తగిన న్యాయం చేయాలంటూ బాధితులు కె. రాంచందర్,కిష్టయ్యలు మండల తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాసబ్‌ట్యాంక్‌వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ భూమికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత నాలుగు తరాలుగా తమ పెద్దలు 8.16 ఏకరాల స్థలంలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని, 1965సంవత్సరంలో కొనుగోలు చేసి ఉర్దులో పత్రాలను రాయించుకోవడం జరిగిందన్నారు. తమ స్థలానికి సంబంధించి పట్టా పాస్ బుక్కులు అందజేయాలని తాము పలుమార్లు మండల తహసిల్దార్, జిల్లా కలెక్టరు కార్యాలయాలచుట్టూ తిరిగినప్పటికి తమకు ఏమాత్రం న్యాయం జరుగడంలేదన్నారు. కొంత మంది వ్యక్తులు అదునుచూసి,తమ స్థలాన్ని కాజేసేందుకు పాస్‌బుక్కులను తయారుచేసుకుం టున్నట్లు తమకు తెలిసిందని, తాము భూమి కట్ని పన్ను రసీదులు,పహానీలుకూడా ఉన్నాయని, తగిన విచారణ జరిపి,తమ పేరుపై పట్టాచేసి, పాస్‌బుక్కులను అందజేసి తగిన న్యాయం చేయాలని వారు జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకుంటున్నారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎన్నిక



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి నాయకులకు ఓబీసీ మోర్చాలో జిల్లా స్థాయిలో బాధ్యతలు ఇవ్వడం జరిగింది. బుధవారం ఓబీసీ మోర్చా జిల్లా ప్రచార కార్యదర్శిగా ప్రగతి నగర్ చెందిన ముఖేష్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శిగా ఎల్ల స్వామిలకు మేడ్చల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు మంగేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందన దివాకర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నిజాంపేట కార్పొరేషన్ లో ఓబీసీ మోర్చా జిల్లా స్థాయిలో పదవులు తీసుకున్న నాయకులు ఓబీసీ మోర్చాలని మరింత బలోపేతం చేయాలని ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందన దివాకర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పరిణామం చెందుతున్న భారతీయ మహిళల ఆర్థిక దృక్పథం

● కాపాడేవారి నుండి పెట్టుబడిదారుల వరకు, ● అనూప్ సేథ్, చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్, ఎడెల్వీస్ లైఫ్ ఇన్సూరెన్స్

హైదరాబాద్,మేజర్ న్యూస్: మహిళలు సాధారణంగా యిన్ యాంగ్ శక్తుల సమతుల్యం కలిగి ఉంటారు,వారు వైవిధ్య భరితమైన రంగాలలో నాయకత్వ భూమికలు పోషిస్తారు, అయినా ఆర్థిక విషయాల విషయానికి వచ్చేసరికి, వాళ్ళు వెనకే ఉండిపోతున్నారు. ఒక మార్పు రాబోతున్నప్పటికీ, అది ఇంకా ప్రారంభ దశలలోనే ఉంది. ఏఎంఎఫ్ఐ వార్షిక నివేదిక 20-23 ప్రకారము, గత 3 సంవత్సరాలలో 27.50 లక్షల మహిళలు మ్యూచువల్ ఫండ్స్ కొనుగోలు చేయడముతో ఒక సానుకూల ధోరణి కనిపించింది. బీమా రంగములో,ఎఫ్వై23లో మహిళలు 34% జీవిత బీమా పాలసీలను కొనుగోలు చేసి ఆర్థిక భద్రత ప్రయత్నాలను చూపారు. ఈ ప్రయత్నాలు ఉన్నప్పటికీ, నేపథ్యం , వైవాహిక స్థితి లేదా వృత్తితో సంబంధం లేకుండా మహిళలందరికి కీలకమైన సంపూర్ణ ఎస్టేట్ ప్లానింగ్ ఇంకా ఉపేక్షకు గురి అవుతూనే ఉంది. కాని కొన్ని అపోహలు సామాజిక నిబంధనలు మహిళల ఆర్థిక సాధికారతకు అవరోధాలు కలిగిస్తున్నాయి: వారసత్వ ప్రణాళిక గురించి సంప్రదాయ అవగాహన : భారతదేశములో, ఎంతోకాలంగా వారసత్వ ప్రణాళిక పురుష-ఆధిపత్య రంగముగా ఉంది. ప్రగతిశీల చట్టపరమైన మార్పులు ఉన్నప్పటికీ, తమ ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకొనుటకు మహిళలు వారి హక్కులను అర్థంచేసుకోవడం వారసత్వ ప్రణాళికలో చురుగ్గా పాల్గొనడం ముఖ్యం. మహిళలు డబ్బు విషయములో ఉన్న అపోహలు: మహిళలకు తరచూ ఆర్థిక చతురత లేదని లేదా ప్రమాదాలపట్ల-అయిష్టత ఉందనే మూస పద్ధతులను ఎదుర్కొంటారు. ఇది పెట్టుబడి పెట్టాలనే వారి ఆలోచనను అడ్డుకుంటుంది. సామాజిక ఆకాంక్షలు,లింగ సంబంధ నియమాలు కూడా ఆర్థిక విషయాల నియంత్రణను తీసుకోవడ ములో వారిని నిరుత్సాహపరుస్తాయి. సంరక్షణ అందించడం కెరీర్-బ్రేక్లపై ఆర్థిక ప్రభావము:సంరక్షణ అందించే బాధ్యతలలో మహిళలకు అసమాన భారం మోపబడుతుంది, తత్ఫలితంగా కెరీర్ లో అంతరాయాలు తగ్గుతున్న సంపాదనా సామర్థ్యం తలెత్తుతాయి. ఈ ఆర్థిక పెట్టుబడులు సంపాదించే సామర్థ్యముపై ప్రతికూల ప్రభావాల గురించిన ఆందోళనలు వారిపై మరింత భారాన్ని వేస్తున్నాయి. మహిళలకు ఎస్టేట్ ప్రణాళిక ఎందుకు అవసరం భవిష్యత్ వారసులు: ఎకనామిక్ సర్వే 2021-22 ప్రకారము పురుషుల కంటే భారతీయ మహిళలు అనేక సంవత్సరాలు ఎక్కువగా జీవిస్తుండగా, కుటుంబ సంపదను వారసత్వంగా పొందుటకు వారు సమానంగా అవకాశం కలిగి ఉన్నారు. ఈ జనాభా సంబంధ మార్పు ఎస్టేట్ ప్రణాళిక యొక్క ప్రాముఖ్యతను చూపుతుంది.ప్రభావితం చేసేవారు: మహిళలు తమ కుటుంబాలలో,ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడము లో గుర్తించదగిన ప్రభావం కలిగి ఉంటారు. సామెత చెప్పినట్లు,ఒక పురుషుడు చదువుకుంటే, అతను మాత్రమే విద్యావంతుడు అవుతాడు, కాని ఒక మహిళ చదువుకుంటే, ఒక తరం మొత్తం విద్యావంతులు అవుతారు. పురుషులతో సమానంగా ఆర్థిక ప్రణాళికలో చురుగ్గా పాల్గొనడము, ఆర్థిక విషయాల పట్ల అవగాహనను నైపుణ్యాన్ని పెంచుతుంది. తద్వారా కుటుంబములో ఆర్థిక నిర్ణయాలు-తీసుకోవడములో లింగ సమానత్వము పెంపొందిస్తుంది. అంతేకాకుండా, ఇది పిల్లలలో వారసత్వ ప్రణాళిక ప్రాముఖ్యతను ఉసిగొల్పుతుంది, తద్వారా వారిని మరియు భవిష్యత్ తరాలను ఆర్థిక సుస్థిరతకు సిద్ధం చేస్తుంది. అందుచేత, మహిళలు తమ ఆర్థిక భవిష్యత్తును సురక్షితం చేసుకొనుటకు భవిష్యత్ తరాలకు సాధికారతను అందించుటకు వారసత్వం ఎస్టేట్ ప్రణాళికలో నిమగ్నం కావడం ముఖ్యమైనది: చివరి విల్లు నిబంధన: తాము మరణించిన తరువాత తమ ఆస్తులు సరైన వ్యక్తుల చేతుల లోకి వెళ్తాయని, వారి ఆసక్తులు రక్షించబడతా యని నిర్ధారించుటకు తమ సంపదను కేటాయించడం కోసం విల్లు ఎవరికైనా కీలకమైనది. విల్లు లేకుండా, ఆ సంపద ఎవరికి చెందుతుంది అనేది చట్టం నిర్ణయిస్తుంది, అది మీ ఇష్టాలకు వ్యతిరేకంగా ఉండవచ్చు. నామినేషన్: మీకు ఏదైనా జరిగితే, ఆస్తుల బదిలీ సులభతరం చేయడానికి అన్ని పెట్టుబడులకు నామినీలను నిర్ణయించడం అవసరం. తరువాత గందరగోళం లేకుండా,మీ నామినీలు తమ పాత్రను తెలుసుకోనివ్వండి. బ్యాంక్ ఖాతాలు, ఆస్తి, స్టాక్స్ ఇతర పెట్టుబడుల వంటి వివిధ ఆస్తుల కొరకు నామినేట్ చేశారని నిర్ధారించుకోండి. పదవీవిరమణను ప్రణాళిక చేస్తున్నారా: బాగా-ఆలోచించుకున్న ఒక పదవీవిరమణ ప్రణాళిక సానుకూల వారసత్వాన్ని వదిలి వెళ్ళటానికి కీలకమైనది. సరిపోని పొదుపులు ప్రతికూలత ఉన్న సమయములో తమ నిధులు ఖాళీ అయ్యే ప్రమాదములో పడేస్తాయి, దానితో తరువాతి తరాలకు ఎలాంటి వారసత్వం వెళ్ళదు. ఒక ప్రాథమిక నియమముగా, పదవీవిరమణ తరువాత జీవనశైలి నాణ్యతను నిలిపి ఉంచుకొనుటకు గణనీయమైన మొత్తాన్ని పొదుపు చేసుకోవడం, వార్షిక ఖర్చులకు సుమారు గా 30 ద్రవ్యోల్బణానికి 7%,సూచించబడుతుం ది బీమా ద్వారా ఒక వారసత్వాన్ని స్థాపించడం: కుటుంబాలలో మహిళలు సాధారణంగా డబ్బు నిర్వహణాధికారులు పాత్రను తీసుకుంటారు, దానితో భవిష్యత్ తరాలకు ఒక వారసత్వాన్ని స్థాపించడము యొక్క ఆవశ్యకతను పరిగణించవలసి ఉంటుంది. సంపదను క్రోడీ కరించుకొనుటకు, పాలసీదారుడు లేనప్పుడు కూడా ఆర్థిక సురక్షతను అందించడము కొరకు ఒక మాధ్యమముగా బీమా ఉపయోగపడుతుంది. అదనంగా,బీమా ఉత్పత్తులు అప్పులు, ఋణాలు పన్నుల విషయములో రక్షణను అందించగలవు, తద్వారా కుటుంబ సభ్యులకు ఆర్థిక భారాన్ని తగ్గించగలవు. ఎస్టేట్ ప్రణాళికను ఆలస్యం చేయడం అంటే మీ వారసత్వాన్ని విధికి వదిలేయడం వంటిది; ఈరోజే చర్య తీసుకోవడం అనేది మీ కోరికలు రేపటి ఫలితాలను రూపొందిస్తాయి అని నిర్ధారిస్తుంది.

## ఐవిఎఫ్ విధానంలో నాలుగు సార్లు విఫలమైన జంటకు సంతానం కల్పించిన ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్

హైదరాబాద్, మేజర్ న్యూస్: సంతానలేమి సమస్యతో బాధపడుతున్న 39 ఏళ్ల దంపతులు రియా, శ్రీ సంతోష్ (పేరు మార్చడం జరిగింది) లు తమ చిరకాల కలను ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్ సహాయంతో నిజం చేస్కున్నారు. నాలుగు సార్లు ఐవిఎఫ్ ప్రక్రియ ప్రయత్నించి విఫలమవ్వగా చివరకు ఫెర్టీ9 ఫెర్టిలిటీ సహాయంతో విజయవంతంగా గర్భం దాల్చారు. ప్రముఖ డాక్టర్ సి జ్యోతి బుడి మార్గదర్శకత్వంలో చికిత్సను నిర్వహించిన ఈ అరుదైన చికిత్సలో రియా మరియు శ్రీ సంతోష్ దంపతులుతో పాటు ఫెర్టీ9 కూడా ఈ అరుదైన విజయాన్ని తమ సొంతం చేసుకున్నారు. ఐవిఎఫ్చరిత్రలో ఇదొక కొత్త మైలు రాయిగా నిలిచిపోతుందని వైద్య నిపుణులు అంటున్నారు. వివరాల్లోకి వెళితే.. రియా,సంతోష్ ఎన్నో ఏళ్లుగా సంతానలేమి సమస్యతో బాధపడుతున్నారు. అందుకోసం వారు అన్ని ప్రయత్నాలు చేశారు. నాలుగు సార్లు ఐవిఎఫ్ విధానం ప్రతయ్నానించినప్పటికీ అవి విఫలమయ్యాయి. ఎందుకంటే రియా లో యాంటీ -ముల్లెరియన్ హార్మోన్ స్థాయి డోస్ తక్కువగా ఉంది. ఇది అండాశయ నిల్వలు తక్కువగా ఉన్నట్లు సూచిస్తుంది. ఈ కారణాలు ఈ దంపతులకు సంతానలేమి సమస్యకు కారణమయ్యాయి. సహచ మరియు దాత గుడ్లను ఉపయోగించే అవకాశాన్ని కూడా వారు ప్రయత్నించారు. కానీ అవేవి ఫలించలేదు. ఇన్ని సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఎలాగైన వారు సంతానం పొందాలని ధ్రడంగా నిశ్చయించుకున్నారు. అప్పుడే వారు ఫెర్టీ9 ను సంప్రదించగా, డాక్టర్ జ్యోతి బుడి నిపుణుల ఆధ్వర్యంలో ఫెర్టీ9 ఫెర్టిలిటీ బృందం ఆ దంపతుల సంతానానికి అవసరమైన,అనుగుణమైన ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేసింది.

అండాశయ ప్రతిస్పందనను మెరుగుపరచడానికి అవసరమైన ముందస్తు చికిత్స, విజయావకాశాలను పెంచడం కోసం పిండం పూలింగ్, అంతే కాకుండా జన్యుపరంగా సాధారణ పిండ ఎంపికను నిర్ధారించడానికి అనూప్లోయిడీ కోసం ప్రీఇంప్లాంటేషన్ జెనెటిక్ టెస్టింగ్ వంటి కొన్ని ప్రత్యేకమైనవి ఈ కార్యక్రమంలో చేర్చారు. అంతే కాకుండా చికిత్స సమయంలో కనుగున్న ఎండోమెట్రియల్ పాలిప్ను తొలగించడానికి హిస్టెరోస్కోపిక్ పాలీపెక్టమీని పద్ధతిని ఉపయోగించారు. ఇంప్లాంటేషన్ ప్రక్రియ సహజంగా జరిగేందుకు న్యాట్రల్ సైకిల్ ఎండోమెట్రియల్ పద్ధతిని ఉపయోగించారు. చివరకు ఫెర్టీ9 కృషి ఫలించి రియాకు సంతానం పాజిటివ్ వచ్చింది. దంపతులు వయస్సు , ఇతర సంబంధిత సమస్యలు ఉన్నప్పటికీ చికిత్స విజయవంతమైంది.

## వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో కీర్తించబడతారు

మాడ్గుల, మేజర్న్యూస్ (జూలై 24): వృత్తిధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులు ప్రజల్లో కీర్తించబడతారని మాడ్గుల మండల ఇంచార్జ విద్యాధికారి సర్ధార్నాయక్ అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలోని మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో గత 12యేండ్ల కాలంగా ఉపాధ్యాయురాళ్ళుగా పనిచేసి పదోన్నతిపై నిర్ధవెల్లి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు వెళ్తున్న నిర్మల, జిల్లాపరిషత్ మాడ్గులకు వెళ్తున్న అక్సాకార్లిన్లకు బుధవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జానకిరాం, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఇంచార్జ ఎంఇఓ సర్ధార్నాయక్, టిజియూటిఎఫ్ మండల అధ్యక్షులు ఎం. దేవయ్య, కొల్కులపల్లి ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు అన్నెపాక రామలింగం, మాడ్గుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈసందర్భంగా పదోన్నతిపై వెళ్తున్న ఉపాధ్యాయినీలు నిర్మల, అక్సాకార్లీన్లను పూలమాలలు, శాలువాలతో సత్కరించి ఎంఇఓ సర్ధార్నాయక్ జ్ఞాపికలను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన 12యేండ్ల కాలంగా ఉపాధ్యాయినీలు నిర్మల, అక్సాకార్లీన్లు మాడ్గుల ఎంపిపిఎస్లో విద్యాభివృద్ధికి విశిష్ట సేవలందించి స్థానికుల ప్రశంసలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో టిజియూటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి మధుసూధనాచారి, జిల్లా కార్యదర్శి నాగేంద్రం, ఉపాధ్యాయులు సత్యనారాయణ, ప్రభాకర్రెడ్డి, వసంతకుమారి, సీఆర్పిలు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫోటో ఎక్స్పో వాల్ పేపర్ ఆవిష్కరణ



మణికొండ, మేజర్ న్యూస్(జులై 24)ః మణికొండ మున్సిపల్లని ఈ నెల 26,27,28 తేదిల్లో హైదరాబాద్ లో జరిగే ఫోటో ఎక్స్పో వాల్ పేపర్ను బుధవారం స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోటోగ్రాపర్లు, విడియో గ్రాఫర్లు నూతనంగా వచ్చే మెలుకువలను తెలుసుకొవాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో మనికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి, ప్రసిడెంట్ ఎమ్.రాజు, ఉపాధ్యక్షులు విజయ్భాస్కర్, అసోసియేషన్ సభ్యులు శ్రవణ్కుమార్, ఏర్పుల కుమార్ పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలి

మేయర్ మద్దెల లతా ప్రేమ్గౌడ్



గండిపేట్, మేజర్న్యూస్ (జులై 24) : వన మహోత్సవంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని వృక్ష సంపదను పెంపొందించాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ మద్దెల లతా ప్రేమ్గౌడ్ అన్నారు. బుధవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా 17 వ డివిజన్లోని వికాస్నగర్ కాలనీవాసులతో కలిసి మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజలు భవిష్యత్తు తరాలకు వృక్ష సంపదను అందించాలంటే తప్పకుండా మొక్కలు నాటి వాటిని పరిం ిక్షిం చాలన్నారు. మన పర్యావరణ బాధ్యత మన చేతుల్లోనే ఉంటుందన్నారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 24) ః కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆంజనేయులుగౌడ్, మండల అధ్యక్షుడు కుమార్గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. బీసీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంత్రెడ్డి, నాయకులు వెంకట్రెడ్డి, కృష్ణగౌడ్, శర్వలింగం, అడ్డెట్ల శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, పత్తి సత్యనారాయణ, వైభవ్రెడ్డి, మధుకర్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

## పనులలో నాణ్యత ముఖ్యం..



మణికొండ, మేజర్ న్యూస్(జులై 24)ః అభివృద్ధి పనులలో నాణ్యత ఎంతో ముఖ్యం అని కౌన్సిలర్ నవీన్ అన్నారు. మణికొండ మున్సిపల్లోని జయశంకర్ పార్కు నుండి గాంధీ పార్కు వరకు వేస్తున్న బీటి రోడ్ పనులను 8వ వార్డు కౌన్సిలర్ నవీన్ కాలనీవాసులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ పద్మారావు, నవీన్ గురుకుల, వినయ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.